# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:28 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | గురువారం 24 సెప్టెంబర్ , 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


బీజేపీకి కొత్త ఇన్‌చార్జ్‌లు..

## రాష్ట్రాల వారీగా మార్పులు



2 లో

ఉత్తరాంధ్రపై

# వాయుగుండం ప్రభావం..

ఈ రాత్రికి తీరం దాటే అవకాశం

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం

ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీరం వైపు వేగంగా పయనం

ఈ రాత్రికి కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం

విశాఖపట్నం, గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుందని అంచనా

తీర ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తం




విశాఖపట్నం,బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ఉత్తరాంధ్ర తీరం వైపు వేగంగా దూసుకొస్తోంది. పశ్చిమ మధ్య, వాయవ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఈ వాయుగుండం, రాగల కొన్ని గంటల్లో తీరాన్ని తాకనుంది. బుధవారం రాత్రి ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఈ పరిణామంతో కోస్తా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.ప్రస్తుతం ఈ వాయుగుండం గత ఆరు గంటలుగా గంటకు 5 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోంది. ఇది కళింగపట్నానికి ఆగ్నేయంగా 50 కిలోమీటర్ల దూరంలో, విశాఖపట్నానికి 120 కిలోమీటర్ల దూరంలో, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. పూరీకి ఇది 250 కిలోమీటర్ల దూరంలో ఉన్నట్టు అధికారులు తెలిపారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, ఈ వాయుగుండం పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణించి, ఈ రోజు రాత్రి 8:30 నుంచి 11:30 గంటల మధ్య విశాఖపట్నం - గోపాల్‌పూర్ మధ్య తీరం దాటనుంది. ముఖ్యంగా కళింగపట్నానికి అత్యంత సమీపంలో ఇది భూభాగాన్ని తాకుతుందని అధికారులు స్పష్టం చేశారు. తీరం దాటే సమయంలో కూడా వివరాలు2లో..

ఇన్‌ఫ్లుయెన్సర్ పాలసీకి ఏపీ కేబినెట్

# ఓకే.. కీలక నిర్ణయం

- ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కీలక నిర్ణయాలు తీసుకున్న రాష్ట్ర మంత్రివర్గం
- రాష్ట్రానికి రూ.22,171.84 కోట్ల భారీ పెట్టుబడులకు ఆమోదం, 19,739 మందికి ఉపాధి
- మచిలీపట్నంలో రూ.8,000 కోట్లతో గోవా షిప్‌యార్డ్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరంలో కొత్త పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటు
- ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు రెండు విడతల డీఏల మంజూరుకు ఆమోదముద్ర

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయాలు తీసుకుంది. బుధవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం, రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించే అనేక కీలక ప్రతిపాదనలకు ఆమోదముద్ర వేసింది. కేవలం ఒక్క సమావేశంలోనే ఏకంగా రూ.22,171.84 కోట్ల విలువైన భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ద్వారా, రాష్ట్రాన్ని పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పాన్ని చాటిచెప్పింది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారు 19,739 మంది యువతకు ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ఉద్యోగులకు రెండు డీఏలకు ఆమోదం తెలపడంతోటు, రాష్ట్రంలో కొత్తగా 4 పోలీస్ కమిషనరేట్ల ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారు. క్యాబినెట్ సమావేశానంతరం మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు కేబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.

జగన్ పై మంత్రి ఫైర్

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి, గత వైసీపీ ప్రభుత్వంపై,



మాజీ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. “ఒకవైపు చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ అహర్నిశలు శ్రమిస్తూ, రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తుంటే, మరోవైపు ఐదేళ్ల విఫల నాయకుడు జగన్ రాష్ట్రంలో వివరాలు2లో..

25న సెలవు.. గణేశ్

# నిమజ్జనానికి భారీ భద్రత

- గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25న జీహెచ్‌ఎంసీ పరిధిలో సెలవు
- ఏఐ టెక్నాలజీ, డ్రోన్లతో నిమజ్జన ప్రక్రియపై ప్రత్యేక నిఘా
- నిమజ్జనం రోజు నగరంలోకి ప్రైవేట్ బస్సులు, లారీలకు అనుమతి నో
- డీజేలు, అసభ్య నృత్యాలపై కఠిన చర్యలని సీపీ హెచ్చరిక



హైదరాబాద్:హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 25వ తేదీన (శుక్రవారం) జీహెచ్‌ఎంసీ పరిధిలో సాధారణ సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో ముగించేందుకు పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. మొత్తం 28,400 మంది సిబ్బందిని భద్రతా విధులకు కేటాయించారు.ఈ నెల 25న నిమజ్జనం ఉండటంతో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలకు సెలవు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువరించింది. ఈ సెలవుకు బదులుగా నవంబర్ 14వ తేదీన (రెండో శనివారం) పనిదినంగా పరిగణించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.నిమజ్జన ఏర్పాట్లపై సజ్జనార్నిమజ్జన ఏర్పాట్లపై హైదరాబాద్ వివరాలు2లో..

ఎన్నికల రిగ్గింగ్‌పై ప్రియాంక

## తీవ్ర వ్యాఖ్యలు.. ఈసీపై ఫైర్

ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య

ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య

ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్



దిల్లీ: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వివరాలు2లో..

విజయవాడ స్టేషన్‌లో వందే భారత్ నిలిపివేత..

# సీ4 కోచ్‌లో మంటలు

- నర్సాపూర్-చెన్నై వందే భారత్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం
- విజయవాడ సమీపంలో కోచ్ చక్రాల మధ్య చెలరేగిన మంటలు
- పొగలు వ్యాపించడంతో ప్రయాణికుల తీవ్ర ఆందోళన
- ప్రయాణికులంతా సురక్షితం, ఊపిరి పీల్చుకున్న అధికారులు
- మరో రైలులో ప్రయాణికులను చెన్నైకి పంపేందుకు ఏర్పాట్లు



నర్సాపూర్; నర్సాపూర్ నుంచి చెన్నై వెళుతున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో స్వల్ప అగ్నిప్రమాదం సంభవించింది. విజయ వాడ సమీపంలో ఈ ఘటన చోటు చేసుకోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపు చేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికులంతా సురక్షితంగా ఉండటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారుబుధవారం సాయంత్రం వందే భారత్ రైలు విజయవాడ ప్రధాన రైల్వే స్టేషన్‌కు చేరుకుంటున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. రైలులోని సీ-4 కోచ్ చక్రాల ఇరుసు వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు లోనయ్యారుఅప్రమత్తమైన రైల్వే సిబ్బంది వెంటనే రైలును విజయ వాడ స్టేషన్‌లో నిలిపివేశారు. అగ్నిమాపక పరికరాల సహాయంతో వివరాలు2లో..

# విద్యార్థుల మానసిక ఒత్తిడిపై ప్రత్యేక దృష్టి..

- రాష్ట్రవ్యాప్తంగా 963 పాఠశాలల్లో హార్ట్‌ఫుల్ యోగా శిక్షణకు చర్యలు
- టెన్త్, ఇంటర్‌లో 90% ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా పనిచేయాలి
- పారిశ్రామిక క్లస్టర్ల అభివృద్ధికి 90 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి
- ఉద్యోగ మేళాల నిర్వహణలో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలి



అమరావతి: విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించి, విద్యావ్యవస్థలో మెరుగైన ఫలితాలు సాధించడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, పాఠశాలల్లో యోగా శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల బలోపేతం వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. బుధ వారం ఉండవల్లిలోని తన నివాసంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. పాఠశాల విద్య, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల ఉన్నతాధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో మానసిక ఆరోగ్య పరిరక్షణకు మిషన్ మోడ్‌లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించాలని ఆదేశించారు. దీనికోసం అవగాహన, సంస్థాగత మద్దతు, మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం 'కేర్ ఏపీ' అనే టూల్‌ను సిద్ధం చేశామని, పైలట్ ప్రాజెక్టు కూడా పూర్తయిందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా తొలి విడతగా వివరాలు2లో..

తెగని పంచాయితీ..

# కొలిక్కిరాని వ్యవహారం

- కృష్ణాజలాలపై ఎటూ తేల్చని కేంద్రం
- కోర్టును ఆశ్రయించిన కర్నాటక



అమరావతి : కృష్ణాజలాల విషయం మరోసారి చర్చనీయాంశం అయింది. కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్(బ్రిజేష్‌కుమార్)-2 పదవీకాలం ఈ ఏడాది ఆగస్టు 28తో ముగిసిన సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం నీటి కేటాయింపులపై ఎపి సుప్రీం కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేసే అంశంలో గడువును ఏడాదికేడాది పొడిగించుకుంటూ వస్తున్నారు. మరోవైపు వివరాలు2లో..

## ఓటర్ల జాబితా వివాదం.. బెంగాల్‌లో రీపోల్ కోరిన మమత

- 30 లక్షల ఓటర్ల పేర్లు తొలగించారని అభిషేక్ ఆరోపణ
- ఇద్దరు ఈసీలు 'సర్'పై అభ్యంతరాలు తెలిపినట్లు వార్తల నేపథ్యంలో వ్యాఖ్యలు



### బీజేపీలో ఛేంజెస్..

## రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జ్‌లు

న్యూఢిల్లీ: భారతీయ జనతా పార్టీ లో సంస్థాగతంగా కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పలు రాష్ట్రాలకు కొత్త ఇన్‌చార్జ్‌లు సహ ఇన్‌చార్జ్‌లను నియమిస్తూ పార్టీ జాతీయ నాయకత్వం బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జి తరుణ్ చుగ్ వెల్లడించారు.తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్‌గా సునీల్ బన్సల్‌ను నియమించారు. ఆయనకు సహ ఇన్‌చార్జ్‌లుగా అభయ్ పాటిల్, రేఖా శర్మ బాధ్యతలు అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఇన్‌చార్జ్‌గా డాక్టర్ అరవింద్ భదోరియాను నియమించగా, సహ ఇన్‌చార్జ్‌గా వనతి శ్రీనివాసన్ వ్యవహరించనున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ఇన్‌చార్జ్ బాధ్యతలను కూడా సునీల్ బన్సల్‌కే అప్పగించారు. ఇక తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల ఇన్‌చార్జ్‌గా రామ్ మాధవ్‌ను నియమించారు. ఉత్తరప్రదేశ్ బీజేపీ ఇన్‌చార్జ్‌గా వినోద్ తావ్డే బాధ్యతలు చేపట్టనున్నారు.తెలంగాణ వార్తలపలు రాష్ట్రాల్లో పార్టీ కార్యకలాపాలను మరింత సమన్వయం చేయడం, సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే కార్యక్రమాల నిర్వహణను పర్యవేక్షించడం వంటి బాధ్యతలను కొత్త ఇన్‌చార్జ్‌లు, సహ ఇన్‌చార్జ్‌లు నిర్వర్తించనున్నారు. ఆయా రాష్ట్రాల్లో పార్టీ కార్యక్రమాల అమలులో వీరి పాత్ర కీలకం కానుంది.

## ఉత్తరాంధ్రపై వాయుగుండం ప్రభావం..

మొదటి పేజీ తరువాయి

ఇది తీవ్ర వాయుగుండంగానే కొనసాగుతుందని పేర్కొన్నారుఈ వాయుగుండం ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలోని తీర ప్రాంత జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు వీస్తాయని, సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని హెచ్చరించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లవద్దని, తీర ప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచనలు జారీ చేశారు. సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలను కూడా సిద్ధం చేశారు.

**ఉత్తరాంధ్రకు తీవ్ర వాయుగుండం ముప్పు.. సీఎం చంద్రబాబు సమీక్ష**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం రాష్ట్రం వైపు దూసుకొస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో చర్చించారు. ఈ తీవ్ర వాయుగుండం శ్రీకాకుళం జిల్లాలోని శ్రీకాకుళం--కవిటి మధ్య తీరం దాటే అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారఇది తీరం దాటే సమయంలో గంటకు 85 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీయవచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పోలవరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారుఅలాగే పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, జిల్లా కలెక్టర్లు, అధికారులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు

### 25న సెలవు.. గణేశ్

## నిమజ్జనానికి భారీ భద్రత



మొదటి పేజీ తరువాయి

పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నగర పరిధిలో 20,000 మంది, ఇతర జిల్లాల్లో 8,400 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నిఘా కోసం అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను వినియోగిస్తున్నామని, 24 డ్రోన్లు, 10,000 సీసీటీవీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. హుస్సేన్ సాగర్ పరిసరాల్లో 100 హై-రైజ్ కెమెరాలు ఏర్పాటు చేశామని, చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాల కట్టడికి 25 క్రైమ్ బ్రాంచ్ బృందాలను రంగంలోకి దించినట్లు వివరించారుమహిళల భద్రత కోసం 'షీ టీమ్స్' నిఘాను ముమ్మరం చేశామని, ఊరేగింపుల్లో డీజేలు వినియోగం, మండపాల వద్ద అసభ్యకర పాటలు, నృత్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పాత వీడియోలు లేదా తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేయవద్దని ప్రజలకు సూచించారు. ఖైరతాబాద్ గణనాథుని దర్శన గడువు నేటి (బుధవారం) అర్ధరాత్రితో ముగియనుంది. నిమజ్జనం రోజున నగరంలోకి ప్రైవేట్ బస్సులు, భారీ ట్రక్కుల ప్రవేశానికి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు.

### విజయవాడ స్టేషన్‌లో వందే భారత్ నిలిపివేత.. సీ4 కోచ్‌లో మంటలు

మొదటి పేజీ తరువాయి

మంటలను పూర్తిగా ఆర్పివేశారు. ముందుజాగ్రత్త చర్యగా, ప్రమాదానికి గురైన రైలును స్టేషన్‌లోనే నిలిపి ఉంచి సాంకేతిక తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులను వారి గమ్యస్థానమైన చెన్నైకి చేర్చేందుకు ప్రత్యామ్నాయంగా మరో రైలును ఏర్పాట్లు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.

# ఓటర్ల జాబితా వివాదం.. బెంగాల్‌లో రీపోల్ కోరిన మమత

పశ్చిమ బెంగాల్: పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) వివాదం మరోసారి ముదురుతోంది. 'సర్' సహా ఓటర్ల తొలగింపు, చేర్పు వంటి కీలక నిర్ణయాలపై ఎన్నికల సంఘం కమిషనర్ల అభ్యంతరం వ్యక్తం చేశారన్న వార్తలు దీనికి ఆజ్యం పోశాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు.జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఉన్నంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి భాగస్వామ్యాలతో చర్చించామన్నారు. త్వరలో సమావేశం అవుతామని తెలిపారు.టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపించారు. హర్యానా, బీహార్‌లోనూ ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారుఅయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను ఖండించింది. 'సర్' సహా అన్ని కీలక నిర్ణయాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. అధికారులు చర్చల సమయంలో వివిధ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని తెలిపింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.



## ఇన్‌ఫ్లుయెన్సర్ పాలసీకి ఏపీ కేబినెట్ ఓకే.. కీలక నిర్ణయం

మొదటి పేజీ తరువాయి

విధ్వంసం, అలజడి సృష్టించి పెట్టుబడిదారులను భయపెట్టాలని చూస్తున్నారు. గొడ్డలి పార్టీ నాయకుడి చర్యలు అత్యంత శోచనీయం. ప్రజాస్వామ్యాన్ని, ప్రజాతీర్పును గౌరవించకుండా అసెంబ్లీకి రాకుండా, తన ఇంటినే అసెంబ్లీగా మార్చుకుని, సొంత పత్రిక ద్వారా అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. ఇలాంటి రాజకీయ పరిస్థితి దేశంలో మరే రాష్ట్రంలోనూ ఉండదు" అని పార్థసారథి తీవ్రంగా ధ్వజమెత్తారు.డీఎస్సీ నియామకాల విషయంలో కూడా చిన్న సమస్యలను పట్టుకుని యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా, కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అత్యున్నత స్థానానికి తీసుకెళ్లి తీరుతుందని ఆయన స్పష్టం చేశారు.

కృష్ణా జిల్లాకు వరం.. మచిలీపట్నంలో గోవా షిప్‌యార్డ్

కేబినెట్ నిర్ణయాల్లో అత్యంత కీలకమైనది కృష్ణా జిల్లాకు దక్కిన భారీ వరం. రక్షణ రంగంలో ప్రఖ్యాత ప్రభుత్వ రంగ సంస్థ అయిన గోవా షిప్‌యార్డ్, మచిలీపట్నంలో తమ నౌకా నిర్మాణ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.8,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ప్రభుత్వం ఈ సంస్థకు 400 ఎకరాల భూమిని, 1.7 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని కేటాయించింది. ఇప్పటికే రూ.30,000 కోట్ల ఆర్డర్లతో ఉన్న ఈ సంస్థ వెంటనే పనులు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉందని, దీనివల్ల ఒకవైపు పోర్టు, మరోవైపు షిప్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లతో కృష్ణా జిల్లా స్వరూపమే మారిపోతుందని మంత్రి పార్థసారథి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు సాధనలో కృషి చేసిన సీఎం చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పారిశ్రామిక, శాంతిభద్రతలపై కీలక నిర్ణయాలు

పరిశ్రమలకు పెద్దపీట: ఎలక్ట్రానిక్స్ రంగంలో అగ్రగామి సంస్థ 'డిక్సన్', గత ప్రభుత్వ హయాంలో ఎంఓయూ చేసుకుని వెనక్కి వెళ్లిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో మళ్లీ ముందుకు వచ్చిందని మంత్రి తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్ రంగంలో రాష్ట్రాన్ని హబ్‌గా మార్చే 'క్వాంటం వ్యాలీ' ఏర్పాటుకు ప్రభుత్వం వసతులు కల్పించనుందికొత్త పోలీస్ కమిషనరేట్లు: రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు, మారుతున్న నేరాల స్వరూపాన్ని ఎదుర్కొనేందుకు తిరుపతి, గుంటూరు, కర్నూలు, రాజమహేంద్రవరం కేంద్రాలుగా నాలుగు కొత్త పోలీస్ కమిషనరేట్లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. ఐజీ/డీఐజీ స్థాయి అధికారి కమిషనర్‌గా వ్యవహరిస్తారు. దీంతోపాటు సైబర్, సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు ప్రతి జిల్లాలో 20 మందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయనున్నారుఉద్యోగులకు డబుల్ బొనాంజా: ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు సీఎం చంద్రబాబు తీపికబురు అందించారు. వారికి 1.7.2024 నుంచి 2.73%, 1.1.2025 నుంచి 1.82% చొప్పున రెండు విడతల కరవు భత్యం (డీఏ) మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

అమరావతి పునరుజ్జీవం.. రైతులకు న్యాయం

అసెంబ్లీకి రూ.661 కోట్లు: అమరావతిలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో, తెలుగు ప్రజలు గర్వపడేలా శాసనసభ భవనం నిర్మించేందుకు రూ.661 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేశారు. రాజధానిలోని గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల కోసం మరో రూ.1,543.98 కోట్లను కేటాయించారుచిన్న రైతులకు భరోసా: భూ సమీకరణ పథకం కింద ఎకరం కంటే తక్కువ భూమి ఇచ్చిన రైతులకు కూడా ఎకరాకు వర్తించే విధంగా వార్షిక కౌలు (యాన్యుటీ) చెల్లించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది రాజధాని రైతులకు ఎంఎ ఊరటనిచ్చే నిర్ణయం.

ఇతర ముఖ్యమైన నిర్ణయాలు

మద్యం పాలసీ: మద్యం దుకాణాల లైసెన్సులను పునరుద్ధరిస్తూ, ఎమ్మార్పీ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించారు. తొలిసారి ఉల్లంఘిస్తే రూ.10 లక్షల జరిమానా, రెండోసారి లైసెన్స్ రద్దు చేయాలని నిర్ణయించారు.

షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ: మూతపడిన సహకార చక్కెర కర్మాగారాల (చోడవరం, గోవాడ మొదలైనవి) సమస్యల పరిష్కారానికి, రైతులకు, కార్మికులకు బకాయిలు చెల్లించేందుకు ప్రభుత్వం రుణం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు.

సామాజిక మీడియా పాలసీ: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు 'సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ పాలసీ'కి ఆమోదం తెలిపారు. ఫాలోవర్ల సంఖ్య ఆధారంగా వారికి పారితోషికం చెల్లిస్తారు.న్యాయాధికారుల పదవీ విరమణ: న్యాయాధికారుల పదవీ విరమణ వయసును 61 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ ఆర్డినెన్స్ ముసాయిదాకు ఆమోదం తెలిపారు.భూ కేటాయింపులు: సాగర్మాల ప్రాజెక్టుల కింద భూసేకరణకు ఏపీఐఐసీకి రూ.2,500 కోట్ల టర్మ్ లోన్ వినియోగానికి, విజయనగరంలో మిల్లెట్ల ప్రాసెసింగ్ యూనిట్ కోసం డీఆర్డీఏకు ఉచితంగా భూమి కేటాయింపు వంటి అనేక నిర్ణయాలు తీసుకున్నారు.

సచివాలయ ఉద్యోగుల ప్రమోషన్లు: వార్డు సచివాలయాల్లోని పలు కేటగిరీల ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు కల్పించేందుకు, ప్రత్యేక సర్వీస్ రూల్స్ రూపొందించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది.మొత్తంమీద, ఈ కేబినెట్ సమావేశం ద్వారా కూటమి ప్రభుత్వం ఒకవైపు పారిశ్రామిక అభివృద్ధికి పెద్దపీట వేస్తూనే, మరోవైపు ఉద్యోగ, రైత, ప్రజా సంక్షేమానికి, పరిపాలన సంస్కరణలకు కట్టుబడి ఉన్నామని స్పష్టమైన సందేశాన్ని పంపింది.

## తెగని పంచాయితీ.. కొలిక్కిరాని వ్యవహారం

మొదటి పేజీ తరువాయి

కర్నాటక కృష్ణానదిపై పరిమితికి మించి ప్రాజెక్టులు కట్టడంతోపాటు ఆల్మట్టి ఎత్తును పెంచుతోంది. దీనివల్ల దిగువ రాష్ట్రాల హక్కులను భంగం కలిగే ప్రమాదం ఉంది. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌లో మహారాష్ట్ర, కర్నాటక, ఎపికి కేటాయింపులు జరిగాయి. అనంతరం తెలంగాణా రాష్ట్రం ఏర్పాటయింది. అప్పటి నుండి నీటి పంపిణీ విషయంలో గందరగోళం నెలకొంది. దీనిపై కర్నాటక సుప్రీం కోర్టులో పిటీషన్ దాఖలు చేయడంతోపాటు గతంలో ఇచ్చిన కేటాయింపులను నోటిపై చేయాలని కోరింది. రాష్ట్రాల మధ్య పూర్తిస్థాయిలో పంపిణీ జరగని నేపథ్యంలో వాయిదా వేయాలని ఎపి కోరుతున్నా కర్నాటక కేసు వేయడం చర్చనీయాంశం అయింది. రెండు రోజుల క్రితమే ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొన్న సంగతి తెలిసిందే. కృష్ణానది జల వివాదాల ట్రిబ్యునల్-2 అంతర్రాష్ట్ర నదీ జల వివాదాల చట్టం-1956 కింద తన నివేదికను 2010 డిసెంబర్ 30న అందించింది. చట్టంలో సెక్షన్ 5(3)) కేంద్ర ప్రభుత్వం కోరిన వివరాల కోసం ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులను సిఫారసు చేస్తూ నవంబర్ 29, 2013న మరో నివేదికను అందజేసింది. 2010 నాటి ఉత్తర్వులను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ట్రిబ్యునల్ చట్టంలో సెక్షన్ 6(1) ప్రకారం పంపిణీపై అధికారిక గెజిట్‌లో ప్రచురించకూడదని సెప్టెంబర్ 16, 2011న మధ్యంతర ఉత్తర్వు జారీ చేసింది. అనంతరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలు ఏర్పడటంతో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 లో సెక్షన్ 89 ప్రకారం కొత్త రాష్ట్రాల (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్) అవసరాలను పరిశీలించడానికి ట్రిబ్యునల్ గడువును ప్రతీ ఏటా పొడిగించుకుంటూ వస్తున్నారు, గతేడాది ఆగస్టు ఒకటోతేదీ నుండి ఒక ఏడాదిపాటు పొడిగిస్తూ అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ (నెం. 3221(జు)) జూలై 15, 2025న జారీ చేసింది. పొడిగింపు గడువు ముగుస్తున్న సమయంలోనే కర్నాటక కోర్టులో కేసు వేయడం చర్చనీయాంశం అయింది. కృష్ణానది జలాలపై ఉన్న వివాదాన్ని పరిష్కరించకుండా సుదీర్ఘకాలం కొనసాగిస్తూ వస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రాల మధ్య ఉద్రిక్తతలకు కారణమవుతోంది. తెలంగాణా రాష్ట్రానికి జరిగిన సాధారణ ఎన్నికల్లో కృష్ణాజలాల వివాదాన్ని అడ్డుపెట్టుకుని లబ్దిపొందేందుకు ప్రయత్నించి విఫలమైన సంగతి తెలిసిందే. ఇప్పుడు సుప్రీం కోర్టు కేసు నేపథ్యంలో ఈ వివాదం మరోసారి ముందుకు వచ్చింది. అయితే ఎపిలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం కొనసాగుతున్న నేపథ్యంలో కేంద్రం ఎలా స్పందిస్తుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

## ఎన్నికల రిగ్గింగ్‌పై ప్రియాంక తీవ్ర వ్యాఖ్యలు.. ఈసీపై ఫైర్

మొదటి పేజీ తరువాయి

వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి "అత్యంత ప్రమాదకరం" అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారుఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవంగానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

### జగన్‌ను మర్యాదపూర్వకంగా

## కలిసిన బొత్స అనూష



వైసీపీ అధినేత జగన్‌ను భీమిలి అసెంబ్లీ నియోజకవర్గ నూతన సమన్వయకర్త బొత్స అనూష మర్యాదపూర్వకంగా కలిశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె జగన్ తో సమావేశమయ్యారు. ఇటీవలే భీమిలి నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కుమార్తె అనూషను పార్టీ అధిష్ఠానం నియమించిన సంగతి తెలిసిందే. గతంలో ఇన్‌ఛార్జ్‌గా ఉన్న బొత్స మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పార్టీని వీడటంతో, స్థానిక క్యాడర్‌ను ఏకతాటిపైకి తెచ్చి పార్టీని బలోపేతం చేసే బాధ్యతను జగన్ ఆమెకు అప్పగించారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో కీలక బాధ్యతను కట్టబెట్టినందుకు పార్టీ అధినేత జగన్‌కు అనూష ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుభేటీ అనంతరం అనూష మాట్లాడుతూ... నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి, శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లేందుకు శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేస్తానని చెప్పారు.

## విద్యార్థుల మానసిక ఒత్తిడిపై ప్రత్యేక దృష్టి..

మొదటి పేజీ తరువాయి

963 ప్రభుత్వ పాఠశాలల్లో 4.47 లక్షల మంది విద్యార్థులకు 'హార్ట్‌ఫుల్ యోగా' శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనం సంస్థ ద్వారా 2,000 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇప్పించనున్నామని, ఈ ఏడాది హైబ్రిడ్ పద్ధతిలో, వచ్చే ఏడాది నుంచి పూర్తిస్థాయిలో యోగా తరగతులు నిర్వహిస్తామని అధికారులు తెలిపారు.పాఠశాల విద్యలో సంస్కరణల దశ ముగిసిందని, ఇకపై అధికారులంతా ఫలితాలపైనే పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని లోకేశ్ స్పష్టం చేశారు. టెన్త్, ఇంటర్మీడియట్‌లో 90 శాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్న అధికారులను, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.బోధనలో వెనుకబడిన ఉపాధ్యాయులకు మెంటార్ టీచర్లతో శిక్షణ తప్పనిసరి చేయాలన్నారు. యూనివర్సిటీలు, కళాశాలల్లో విద్యార్థులు, అధ్యాపకుల హాజరుశాతం పెంచేందుకు ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ (ఫీ=ూ) అమలు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమైన 'అక్షర ఆంధ్ర' ద్వారా వచ్చే ఏడాది చివరికల్లా నూరు శాతం అక్షరాస్యత సాధించాలని కోరారు.నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షించిన మంత్రి, పీఎం సేతు పథకం కింద పారిశ్రామికవేత్తల సహకారంతో తొలి విడతగా 10 పారిశ్రామిక అనుసంధానిత ఐటీఐ క్లస్టర్లను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. స్టీల్, రెన్యూవబుల్ ఎనర్జీ, ఆక్వా, ఫార్మా రంగాల సంస్థలతో సంప్రదించి 90 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారుగత రెండేళ్లలో జాబ్ మేళాల ద్వారా 1.72 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామని, మొత్తం 5.43 లక్షల మందికి నైపుణ్య శిక్షణ ఇచ్చామని అధికారులు వివరించారు. ఇకపై జాబ్ మేళాల నిర్వహణలో శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని మంత్రి లోకేశ్ సూచించారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం,సెప్టెంబర్,24, 2026
www.trinetnews.com

# అంతులేనిటెక్నాలజీ.అయినామరణంముందు తలవంచాల్సిందేనా? మనిషికి ఎప్పటికీ అంతుచిక్కని సృష్టి రహస్యం!






ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

ఆధునిక మానవుడు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నాడు. భూమిని దాటి చంద్రమండలంపైకి రాకెట్లు ప్రయోగిస్తున్నాడు. విశ్వ రహస్యాలను ఛేదించేందుకు అంతులేని ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ, ఇన్ని సాంకేతిక విప్లవాలు వచ్చినా, మనిషి జన్మను, చావును మాత్రం అడ్డుకోలేకపోతున్నాడు. వైద్య రంగం ఎంతో అభివృద్ధి చెందినా, కొన్ని సందర్భాల్లో డాక్టర్లు సైతం చేతులు ఎత్తేయాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. మరి ఇది కేవలం సృష్టి ధర్మమా లేక మనిషికి అంతుచిక్కని అగ్రశక్తి రహస్యమా? అనే ప్రశ్న ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

సైన్స్ ఎంత పెరిగినా...ం

నేడు టెక్నాలజీ ఏ రంగంలో చూసినా విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ప్రాణాంతక వ్యాధులకు మందులు కనుగొన్నారు, కృత్రిమ పరికరాలను అమర్చుతున్నారు, సాంకేతిక పరిజ్ఞానంతో ఆయువును కొంతకాలం పొడిగించగలుగుతున్నారు. అయినా సరే, మరణాన్ని శాశ్వతంగా ఆపడం లేదా చావును జయించడం మాత్రం ఏ శాస్త్రవేత్తకు, ఏ టెక్నాలజీకి సాధ్యం కాలేదు. పుట్టుక ఎవరి చేతుల్లో లేదో, చావు కూడా ఎవరి నియంత్రణలోనూ లేదనేది అక్షర సత్యం.

**డాక్టర్ల చేతులెత్తివేత - సృష్టి ధర్మం**

ఎంతటి నిపుణులైన వైద్యులు సైతం తీవ్రమైన అనారోగ్య సమయాల్లో లేదా వృద్ధాప్యంలో మృత్యువును ఓడించలేక చేతులు ఎత్తేస్తుంటారు. ఆధునిక పరికరాలు ఎంత డేటాను అందించినా, ఆయువు మూడిన తర్వాత ప్రాణం నిలపలేకపోతున్నారు. ఇది మనిషి మేధస్సుకు అందని ఒక పరమ సత్యం.

**ఆది, అంతం లేని ప్రయాణం**

విశ్వానికి ఆది, అంతం ఏమిటో తెలుసుకోవడానికి శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. గెలాక్సీల పుట్టుక నుంచి కంటికి కనిపించని అణువు వరకు అన్నీ తెలుసుకుంటున్న మానవుడు, తన స్వంత జీవితం విషయంలో మాత్రం నిస్సహాయుడిగా మిగిలిపోతున్నాడు. సృష్టి నియమాలను ఎవరూ మార్చలేరని, చావు పుట్టుకలు అనేవి ఈ ప్రకృతిలో అత్యంత శక్తివంతమైన, ఎవరికీ అంతుచిక్కని రహస్యాలుగా మిగిలిపోతున్నాయని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

# యువతిని ముక్కలుగా నరికిన కేసు.. వెలుగులోకి కీలక విషయాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:



ఎన్టీఆర్ జిల్లా:ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని కూలింగ్ కెనాల్‌లో యువతి మృతదేహం అవయవాలు వేరుచేసిన స్థితిలో లభించిన సంచలన కేసులో పోలీసులు క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. మృతదేహాన్ని వేరే ప్రాంతం నుంచి తీసుకొచ్చి కెనాల్‌లో పడేసి ఉండొచ్చనే కోణంలో పోలీసులు గట్టిగా అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలో హంతకుల ఆచూకీ కోసం, దానికి సంబంధించిన ఆధారాలను సేకరించడానికి పోలీసులు పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఈ దర్యాప్తులో త్వరలోనే మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# వాయుగుండం నేపథ్యంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

నిజాంపట్నం / బాపట్ల జిల్లా:

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో నిజాంపట్నం ఫిషింగ్ హార్బర్ పరిధిలోని రేపల్లె, నిజాంపట్నం, బాపట్ల తదితర తీర ప్రాంతాల మత్స్యకారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏడీఎఫ్ భుక్య సైదా సూచించారు.

రానున్న మూడు రోజుల్లో సముద్రంలో వాతావరణం తీవ్రంగా మారనుండటంతో, ఇప్పటికే వేటకు వెళ్లిన మత్స్యకారులు ఎవరైనా ఉంటే వారు వెంటనే బుధవారం ఉదయం 6 గంటల కల్లా సురక్షితంగా తీరానికి చేరుకోవాలని స్పష్టం చేశారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ఎవరూ కూడా సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. ప్రాణనష్టం జరగకుండా మత్స్యకారులు అందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని కోరారు.

# జగిత్యాల జిల్లాలో డీజేలు నిషేధించాలని పోలీసులను కోరుతున్నా ఐహెచ్ఆర్ పిసి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడేపు రాజమౌళి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:





జగిత్యాల జిల్లాలో గణేష్ నిమజ్జనంలో డీజే లు నిషేధించాలని ఈ డీజే లతో గుండెపోటు వస్తున్నాయని యువత ప్రజలు ఆలోచించి నిర్ణయము తీసుకోవాలని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి కోరారు
మంచి భక్తిశ్రద్ధలతో నిర్వర్తించుకోవాలని తల్లిదండ్రుల పేరు కాపాడుతూ ప్రజల మందనాలు పొందాలని కోరుతున్నాము గణేష్ నిమజ్జనా సమయంలో శోభయాత్రలో డాన్స్ చేస్తూ ఈమధ్య చాలామంది మరణించడం జరుగిశీదని దీన్ని వెంటనే కొంతమంది యువత ఆలోచించాలని మనమంత కలిసిమెలిసి దైవము దేవుని పాటలతో నిదానంగా ఆడుతూ పాడుతూ హ ఆహ్లాదంగా ఉండి బిజీ మోతలు లేకుండా డీజే లను నిషేధించుకోవాలని కోరుకుంటున్నారు దీనికి మనమంతా ఒక తాటిపై నిడబడాలని మనమంతా అన్ని గ్రామాలు అన్ని పట్టణాలు డీజే లను నిషేధించుకోవాలని మనమే తీర్మానించుకొని మంచి క్రమశిక్షణతో ఉండాలని కోరుతున్నాను గుండెపోటు అధిక ముప్పు శబ్దం వల్ల బిపి గుండె వేగము ఒక్కసారిగా పెరిగి గుండెపోటు వచ్చే అవకాశం ఉంది వృద్ధులకు గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు చెవుడు మెదడుపై ప్రభావము ఉంటదని ఆడెపు రాజమౌళి తెలిపాడు డీజే కు బదులు సంప్రదాయ భజనలు కోలాటాలతో గ్రూప్ డాన్స్ లతో మంచి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం జరుపుకోవాలని నిబంధనలు అతిక్రమించకుండా ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా ఉండకూడదని ప్రజల ప్రశంసాలు పొందాలని కోరుతున్నాము ప్రతి ఒక్కరు డీజే లు నిషేధించుకోవాలని మనమంతా ఐక్యమత్యంతో గణేష్ నిమజ్జనం మంచి భక్తిశ్రద్ధలతో పాటిస్తూ ఉండాలని ప్రతి ఒక్కరూ అనుకోని మనమంతా మంచిగా ఉండాలని ఆడెపు

# నేడు గవర్నర్‌ను కలవనున్న వైఎస్ జగన్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

విజయవాడ / అమరావతి:

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మరియు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈరోజు (బుధవారం) సాయంత్రం 5 గంటలకు రాష్ట్ర గవర్నర్‌ను అధికారికంగా కలవనున్నారు. ఈ సమావేశానికి సంబంధించి రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది.

రాష్ట్రంలో ఇటీవలి కాలంలో జరుగుతున్న పరిణామాలు, ప్రభుత్వ విధానాలు మరియు ప్రధానంగా మెగా డీఎస్సీ-2025 ప్రక్రియలో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై వైఎస్ జగన్ గవర్నర్‌కు వివరించనున్నారు. అలాగే, ఇటీవల స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (SAAP) కార్యాలయం వద్ద వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలపై జరిగిన దాడి ఘటనను ఆయన తీవ్రంగా ప్రస్తావించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రతిపక్ష నాయకులపై భౌతిక దాడికి పాల్పడుతున్న తీరుపై సమగ్ర వివరాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి, తగిన చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరనున్నట్లు తెలుస్తోంది.

# బావిలో స్వయంభువుగా వెలిసిన మహిమాన్విత పుణ్యక్షేత్రం: కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి పూర్తి చరిత్ర మరియు విశేషాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాలలో చిత్తూరు జిల్లా, ఐరాల మండలంలోని కానిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం అత్యంత విశిష్టమైనది. ఇక్కడ కొలువైన వినాయకుడు మానవ ప్రమేయం లేకుండా బావిలో స్వయంగా వెలసిన 'స్వయంభు' మూర్తిగా భక్తుల పూజలందుకుంటున్నారు. ఈ క్షేత్రం వెనుక ఉన్న చారిత్రక నేపథ్యం, అద్భుతమైన కథనం మరియు విశేషాలు ఇక్కడ తెలుసుకుందాం.

కానిపాకం వినాయక స్వామి ప్రాదుర్భావ చరిత్ర (కథనం)

కానిపాకపు పుట్టుక మరియు వినాయక విగ్రహం వెల వెనుక ఒక ఆసక్తికరమైన చారిత్రక కథ ప్రచారంలో ఉంది. పూర్వం ఆ ప్రాంతంలో మూగ, చెవుడు, అంధుడు వంటి అంగవైకల్యాలు ఉన్న ముగ్గురు సోదరులు ఉండేవారు. వారు జీవనం కోసం ఒక చిన్న బావిలో నీటిని తోడుకుంటూ వ్యవసాయం చేసుకునేవారు.

ఒకరోజు ఆ బావిలో నీరు ఇంకిపోవడంతో, అందులో ఉన్న రాళ్ల కారణంగా నీటిని తోడే యంత్రం (బావి కప్పి) ఆగిపోయింది. ఏమిటో చూద్దామని అందులో ఒకరు బావిలోకి దిగి చూడగా, అక్కడ ఒక రాయి తగిలి రక్తం కారడం గమనించారు. ఆశ్చర్యపోయిన వారు వెంటనే గ్రామ పెద్దలను పిలిచి బావిని తవ్వి చూడగా, అక్కడ భూమిలో నుంచి స్వయంగా వెలసిన శ్రీ గణేశుని విగ్రహం బయటపడింది. ఆశ్చర్యకరంగా



ఆ విగ్రహం తగిలిన వెంటనే ఆ ముగ్గురు అన్నదమ్ములకు ఉన్న అంగవైకల్యాలు (మూగ, చెవుడు, అంధత్వం) పూర్తిగా తొలగిపోయి పరిపూర్ణ ఆరోగ్యవంతులయ్యారు.

ఇలా బావిలో (కాని ం పారకం అనగా ప్రవహించే నీరు/బావి) స్వయంగా వెలసి, భక్తుల కోర్కెలు తీరుస్తున్నందున ఆ స్వామికి 'వరసిద్ధి వినాయకుడు' అనే పేరు వచ్చింది. ఆ ప్రాంతమే కాలక్రమేణా 'కానిపాకం'గా ప్రసిద్ధి చెందింది.

**ఆలయ ప్రత్యేకతలు మరియు అద్భుతాలు**

పెరుగుతున్న విగ్రహం: ఇక్కడి వినాయక విగ్రహం ఇప్పటికీ బావిలోని నీటిలోనే ప్రతిష్ఠితమై ఉంటుంది. విశేషం ఏమిటంటే, ఈ విగ్రహం పరిమాణంలో రోజురోజుకూ పెరుగుతూ వస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఇందుకు నిదర్శనంగా స్వామి వారికి అమర్చిన కవచాలు కాలక్రమేణా చిన్నవి కావడాన్ని ఉదహరిస్తుంటారు.

సత్య ప్రమాణాల క్షేత్రం: కానిపాకం వినాయక స్వామి సన్నిధికి ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉంది. గ్రామాల్లో లేదా వ్యక్తుల మధ్య ఎవరి మధ్యనైనా వివాదాలు తలెత్తితే, ఇక్కడి స్వామి వారి ముందు సత్య ప్రమాణం చేస్తే నిజాలు నిరూపితమవుతాయని, తప్పు చేసిన వారికి దైవిక శిక్ష తప్పదనే బలమైన నమ్మకం పూర్వం నుండి వస్తోంది. అందుకే దీనిని ధర్మం మరియు సత్యానికి నిలయంగా పిలుస్తారు.

చారిత్రక నేపథ్యం: ఈ ఆలయ నిర్మాణానికి చోళ రాజుల కాలంతో బలమైన సంబంధాలు ఉన్నాయి. క్రీ.శ. 11 వ శతాబ్దంలో ప్రసిద్ధ చోళ రాజు కులోత్తుంగ చోళుడు ఈ ఆలయాన్ని విస్తరించి, పూజా కార్యక్రమాలకు భూములు సమకూర్చినట్లు ఇక్కడి శాసనాల ద్వారా తెలుస్తోంది. ఆ తర్వాత విజయనగర రాజుల కాలంలోనూ ఈ ఆలయం మరింత అభివృద్ధి చెందింది.

నిత్య పూజలు మరియు భక్తుల తాకిడి

ఆంధ్రప్రదేశ్ తో పాటు పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటకల నుండి కూడా నిత్యం వేలాది మంది భక్తులు కానిపాకానికి వచ్చి శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకుంటారు. ప్రతి ఏటా వినాయక చవితి ఉత్సవాలు బ్రహ్మోత్సవాల రూపంలో అత్యంత వైభవంగా జరుగుతాయి. ఆ సమయంలో స్వామివారికి తెప్పోత్సవం, ప్రత్యేక అలంకరణలు నిర్వహిస్తారు. భారతీయ సనాతన ధర్మంలో, స్వయంభువుగా వెలసి అపారమైన మహిమలు చూపుతున్న ఇలాంటి దివ్యక్షేత్రాలు మన రాష్ట్రంలో ఉండటం ఆంధ్రుల ఆధ్యాత్మిక వైభవానికి తలమానికమని చెప్పవచ్చు.

# జగిత్యాల జిల్లా డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు - రీల్స్, సెల్ఫీల పేరుతో ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,

**- గణేష్ నిమజ్జనోత్సవానికి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు పూర్తి**
**గణేష్ శోభాయాత్ర మార్గాల్లో సీసీ కెమెరాలతో నిరంతర నిఘా**
**జిల్లావ్యాప్తంగా 700 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించనున్న గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా,ఎలాంటిఅవాంఛనీయసంఘటనలక ు తావులేకుండా సజావుగా జరిగేలా జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, తెలిపారు. జిల్లావ్యాప్తంగా గణేష్ నిమజ్జనోత్సవాల సందర్భంగా సుమారు 700 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

జిల్లా పరిధిలోని ప్రధాన పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లో జరిగే గణేష్ నిమజ్జన కార్యక్రమాలపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించిందని, శోభాయాత్రలు వెళ్లే మార్గాలు, ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రాంతాలు, రద్దీగా ఉండేప్రదేశాల్లోపోలీసుసిబ్బందిని మోహరించడం తో పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకునేలా పోలీస్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

నిమజ్జన ప్రాంతాల్లో భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన చోట భారీ క్రేన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం సందర్భంగా నీటిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్థానిక గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు.

గణేష్ శోభాయాత్రలు సజావుగా సాగేందుకు ట్రాఫిక్ నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. శోభాయాత్ర మార్గాల్లో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన చోట ట్రాఫిక్ మళ్లింపులు, బారికేడింగ్ వంటి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. శోభాయాత్రసమయంలోఅత్యవసర వాహనాలకు, అంబులెన్స్‌లకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు సహకరించాలని కోరారు.

డి.జే లకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతి లేదు డీజేలు, అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టమ్స్ వినియోగం విషయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని,అధిక శబ్దం వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు, విద్యార్థులు, ఇతర ప్రజలకు ఇబ్బందులు కలగకుండానిర్వాహకులుబాధ్యతగావ్యవహరించా లని తెలిపారు. పోలీసుల సూచనలకు విరుద్ధంగా వ్యవహరించడం, శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడటం, నిబంధనలు ఉల్లంఘించడంవంటివాటిని అనుమతించబోమని స్పష్టం చేశారు. రీల్స్, సెల్ఫీల పేరుతో ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలి గణేష్ శోభాయాత్ర సమయంలో రీల్స్, సెల్ఫీలు తీసుకునే క్రమంలో ప్రమాదకరంగా వాహనాలపైకి ఎక్కడం, క్రేన్లు లేదా విగ్రహాలపైకి ఎక్కడం, నీటి ప్రాంతాల వద్ద ప్రమాదకరంగా సెల్ఫీలు తీసుకోవడం, వాహనాల కదలికలకు అడ్డుగా నిలబడటం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. సోషల్ మీడియాలో వీడియోలు, రీల్స్ కోసం తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రతతో పాటు ఇతరుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని కోరారు.

శోభాయాత్రసమయంలోయువత అత్యుత్సాహానికి గురికాకుండా సంయమనం పాటించాలని, మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని, వాహనాలను నిర్లక్ష్యంగా లేదా వేగంగా నడపవద్దని సూచించారు. ముఖ్యంగా గణేష్ విగ్రహాలను తరలించే వాహనాలపై అధిక సంఖ్యలోవ్యక్తులుప్రయాణించకుండానిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

గణేష్ నిమజ్జనోత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్అండ్‌బీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక తదితర శాఖలతో సమన్వయంతోచర్యలుచేపట్టినట్లుతెలిపారు.

పోలీసు అధికారులు, సిబ్బంది 24ఐ7 అప్రమత్తంగా ఉంటూ ప్రతి ప్రాంతంలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు.

గణేష్ ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ పోలీసులకు సహకరించాలని శోభాయాత్ర సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ, నిర్ణయించినమార్గాల్లోనేవిగ్రహాలను తరలించాలని సూచించారు. ప్రతి ఒక్కరి సహకారంతో గణేష్ నిమజ్జనోత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగేలా జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని తెలిపారు.

# జగిత్యాల లో పలు గణేష్ మండపాలను సందర్శించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణంలోని పలు గణేష్ మండపాలను మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మంగళవారం సాయంత్రం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నాయుడు చౌరస్తా సమీపంలో విశ్వసేన యూత్ ఆధ్వర్యంలోనిర్వహించిన దీపోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అలాగే 40వ వార్డు మోచి బజార్‌లో స్వస్తిక్ యూత్ ఆధ్వర్యంలో చిన్నారులకునిర్వహించినఅక్షరాభ్యాసకార్యక్రమంల ో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటుయువతలోసేవాస్ఫూర్తినిపెంపొందిస్తున్నాయ ని అన్నారు. యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీపోత్సవాలు, అక్షరాభ్యాసం వంటి కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల కౌన్సిలర్ రాగుల ప్రదీప్ మరియు మహిళలు పిల్లలు , యూత్ సభ్యులు గణేష్ మండపం కార్యవర్గం సభ్యులు ముఖ్యంగా నాయకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు.. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

అమరావతి:
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రోడ్లు మరియు భవనాల శాఖా ఉన్నతాధికారులతో రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బుధవారం అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉన్నందున అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
?వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు వీలుగా ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని



అధికారులను ఆదేశించారు.

# భారీ వర్షాలు.. మంత్రి గొట్టిపాటి కీలక ఆదేశాలు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

అమరావతి:
రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో పడుతున్న వర్షాల పరిస్థితిపై విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాల దృష్ట్యా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.
?భారీ ఈదురుగాలులు మరియు వర్షాల కారణంగా ఎక్కడైనా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరగకుండా సిబ్బందిని ఎప్పుడూ అందుబాటులో ఉంచి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రభావం ఎక్కువగా ఉన్నందున అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసేందుకు, ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు వీలుగా ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా భారీ వర్షాల కారణంగా ప్రజా రవాణా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

# భారత మహిళల క్రికెట్ జట్టుకు సీఎం చంద్రబాబు అభినందనలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

అమరావతి:
ఆసియా క్రీడల్లో శ్రీలంకపై ఘన విజయం సాధించి భారతదేశానికి స్వర్ణ పతకం అందించిన మహిళా క్రికెట్ జట్టుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ చారిత్రాత్మక విజయంలో కీలక భాగమైన కడప జిల్లాకు చెందిన శ్రీచరణ్ క్రీడా ప్రతిభను సీఎం ప్రత్యేకంగా కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. అలాగే మంత్రి లోకేష్ కూడా భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన ఈ అద్భుత విజయానికి తమ శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలిపారు. దేశం గర్వించదగ్గ రీతిలో రాణించిన క్రీడాకారినులను అందరూ ప్రోత్సహించాలని పేర్కొన్నారు



# క్రీడలను విస్మరిస్తే ఎలా?.. అట్టడుగు స్థాయి నుంచి ప్రోత్సాహం కల్పిస్తేనే భవిష్యత్!



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

అమరావతి:
ఆసియా క్రీడల్లో శ్రీలంకపై ఘన విజయం సాధించి భారతదేశానికి స్వర్ణ పతకం అందించిన మహిళా క్రికెట్ జట్టును ప్రశంసించడం సంతోషకరమే అయినప్పటికీ, రాష్ట్రంలో మరియు దేశంలో క్రీడల అసలు పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. ప్రభుత్వాలు కేవలం అంతర్జాతీయ విజయాల వేళ అభినందనలు తెలపడానికే పరిమితం కాకుండా, అట్టడుగు స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.
నేడు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సరైన మైదానాలు, క్రీడా పరికరాలు, పీఈటీ (గ్రాజు) ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నప్పటికీ, సరైన ప్రోత్సాహం, ఆర్థిక సహాయం అందక క్రీడలు కనుమరుగైపోతున్నాయి. కేవలం కొన్ని ప్రధాన క్రీడలకే ప్రాధాన్యత ఇస్తూ, మిగతా క్రీడా విభాగాలను గాలికి వదిలేస్తే యువత క్రీడా రంగంలో ఎలా రాణిస్తారనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి.
ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరిచి... పాఠశాల స్థాయి నుంచే అన్ని రకాల క్రీడలకు సమానమైన వసతులు కల్పించాలి. ప్రత్యేక నిధులు కేటాయించి, గ్రామ స్థాయి నుంచి టోర్నమెంట్లు నిర్వహిస్తేనే మన పిల్లలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి దేశం గర్వపడేలా చేయగలరు. క్రీడలను కాపాడుకోవడానికి ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికన సమగ్ర క్రీడా విధానాన్ని అమలు చేయాలని క్రీడా ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# రాయికల్ వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ డా. బోగ శ్రావణి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం మరియు పట్టణంలో ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలను బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి సందర్శించారు.
ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన శ్రీ విఘ్నేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ప్రజలందరికీ శ్రీ వినాయక స్వామివారి ఆశీస్సులు లభించాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం వెల్లివిరియాలని ఆమె ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, స్థానిక గ్రామ నాయకులు, యువత, మహిళలు, పార్టీ కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మార్కండేయ ఆలయంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థుల ఆకట్టుకునే సాంస్కృతిక ప్రదర్శన



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

జగిత్యాల జిల్లా రాయికల్ మార్కండేయ ఆలయంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాల్లో భాగంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్, రాయికల్ విద్యార్థులు మంగళవారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు.
ఈ కార్యక్రమంలో సనాతన ధర్మాన్ని ఆధ్యాత్మికకార్యక్రమాలనువివరిస్తూ విద్యార్థులు శివుడు,పార్వతీదేవి,వినాయకుడు, సుబ్రహ్మణ్య



స్వామి, కుమారస్వామి, విష్ణుమూర్తి తదితర దేవతల వేషధారణలో పాల్గొన్నారు. వినాయకుని జన్మవృత్తాంతం, విశిష్టతను నాటక రూపంలో ప్రదర్శించి భక్తులకు వివరించారు. అనంతరం భక్తి గీతాలకు చిన్నారులు నృత్య ప్రదర్శనలు చేసి అలరించారు. విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను పఠిస్తూ, వాటి భావాలను సులభంగా వివరించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల ప్రతిభను భక్తులు, కార్యక్రమ నిర్వాహకులు అభినందించారు.
కార్యక్రమం అనంతరం పద్మశాలి సేవా సంఘం సభ్యులు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని సత్కరించి బహుమతి అందజేశారు. విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, భక్తులు, పద్మశాలి సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవానికి ప్రతిక ప్రజా ప్రభుత్వం దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగితే సహించం అట్రాసిటీస్ చట్టం అమలుపై సీఎం అధ్యక్షతన తొలిసారి ఉన్నతస్థాయి సమీక్ష

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:

దళితులు,గిరిజనులఆత్మగౌరవం సమానత్వం, హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం--1989 అమలుపై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన తొలిసారిగా రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం ఇందుకు నిదర్శనమని తెలిపారు.
దళితులపై ఇప్పటివరకు 7,563 కేసులు నమోదయ్యాయని, వాటిలో బాధితులకు నిబంధనల మేరకు పరిహారం, ఇతర సహాయం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు.
మంగళవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణరాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టం--1989 అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు.

**తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇదే తొలిసారి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 ఫిబ్రవరి 11న అప్పటి ముఖ్యమంత్రి అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిందని మంత్రి గుర్తు చేశారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరగడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు.

**7,563 కేసులపై సమీక్ష**

ఇప్పటివరకు 7,563 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కేసులునమోదయ్యాయనిమంత్రి వెల్లడించారు. ఆయా కేసుల్లో బాధితులకు నష్టపరిహారం, ఇతర సహాయ చర్యలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. బాధితుల నష్టపరిహారాన్ని బడ్జెట్ విడుదలతో ముడిపెట్టకుండా గ్రీన్ ఛానల్ ద్వారా సత్వరమే విడుదల చేయాలని అధికారులను



ఆదేశించినట్లు తెలిపారు.
'పదేళ్లలో ఒక్క సమావేశం కూడా ఎందుకు నిర్వహించలేదు?'
గత పదేళ్లలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ సమావేశాన్ని ఎందుకునిర్వహించలేదనిమంత్రి ప్రశ్నించారు. దళిత వర్గాలపై దాడులు, అత్యాచారాలు, వేధింపులు జరిగినా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలోనూ దళితుల సమస్యలపై సమీక్షకు తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని ఆరోపించారు.
దళితుల అవమానాన్ని సహించం
ఇటీవల శాసనసభలో స్పీకర్ కుర్చీ, ఆయన తల్లికిసంబంధించినఅంశంలోచోటుచేసుకున్న పరిణామాలపై దళిత సంఘాలు నిరసన వ్యక్తం చేసిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. అనంతరం ఆ ప్రదేశాన్ని పశువులతో శుద్ధి చేయడాన్ని తప్పుబట్టారు. ఈ ఘటనపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు.

**సీఎం స్వయంగా కేసుల వివరాలు అడిగారు**

రాష్ట్ర స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా అట్రాసిటీస్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారని మంత్రి తెలిపారు.

**25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు**

దళితులు, ఆదివాసీలు, గిరిజనుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. 25 లక్షల ఎకరాలకు అసైన్డ్ పట్టాలు అందించిన ఘనత ఇందిరాగాంధీదేనని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లలో 31 శాతం దళితులకు**

ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో 31 శాతం ఇళ్లు దళితులకు, 17 శాతం ఇళ్లు ఎస్టీలకు



కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఆదివాసీలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు.
3.48 కోట్ల మందికి సన్నబియ్యం
రాష్ట్రంలో 3 కోట్ల 48 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నామని మంత్రి తెలిపారు.
27.5 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం
చదువొక్కటే జీవితాలను మార్చగలదని మంత్రి అన్నారు. అట్టడుగు వర్గాల పిల్లలను విద్య వైపు నడిపించకుండా వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యం కాదన్నారు. రాష్ట్రంలో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు 27.5 లక్షల మంది విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు

**హాస్టళ్లకు ప్రతి నెలా నిధులు**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టళ్లకు నిధుల కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు
'ఈ ప్రభుత్వం మీది.. మీ కోసం పనిచేస్తుంది'
దళితులు, గిరిజనులు, ఆదివాసీల అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.
ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ నిరోధక చట్టం అమలుపై రాష్ట్ర స్థాయి ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి మంత్రి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.
ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీల ఫోరం చైర్మన్ డాక్టర్ మల్లు రవి, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు డా. కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, వెడ్మ బొజ్జు, వేముల వీరేశం , డాక్టర్ మట్టా రాగమయి, మురళీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి రాయపట్నం గోదావరి లో వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23

గణేశ్ నిమజ్జనశీ శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయసంఘటనలు చోటుచేసుకోకుండా సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ సత్య ప్రసాద్ అన్నారు. ఈ రోజు జిల్లా ఎస్పి శ్రీ అశోక్ కుమార్ తో కలిసి గణేష్ నిమజ్జన ప్రాంతాలైన ధర్మపురి, రాయపట్నం గోదావరి నది తీరం, రాయికల్ వద్ద ఏర్పాట్ల పరిశీలన ప్రత్యక్షంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర, నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి కావలసిన, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వైద్య సేవలు, అగ్ని మాపక శాఖ, మత్స్యశాఖ, అధికారులు సేవలు



అందించాలని, నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని, భారీ క్రేన్లు, చిన్న క్రెన్ లు, గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణ వాసులతో పాటు భక్తులు, పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.... వినాయక నిమజ్జన కార్యక్రమాలు శాంతియుతంగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా పూర్తి కావడానికి పోలీస్ శాఖ తరపున అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. నిమర్జనం అంతయు ప్రశాంత వాతావరణం లో పూర్తి అయ్యేలా అవసరమైన



ప్రాంతాలలో సిసి కెమెరాలను, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామని, స్థానిక గజ ఈతగాళ్లు ను నిమర్జన ప్రాంతములో అందుబాటులో ఉంచమని, శోభాయాత్ర వెళ్ళేమార్గం లో ఇతర శాఖ ల యొక్క సమన్వయము తో ఎటువంటి అవాంతరములు తలెత్తకుండా పటిష్టమైన చర్యలను తీసుకుంటున్నామని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా డీజే లు, సౌండ్ సిస్టంలు,బాణాసంచా కాల్చడం వంటివి చేయరాదని తెలిపారు. చట్టాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని,చట్టానికిలోబడినడుచుకోవాలని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక నిమజ్జనంను శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు.

# ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల వృక్షశాస్త్ర విభాగంలో కార్యశాల..

## - ప్రధాన వక్తలు గా ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్, డాక్టర్ పడాల తిరుపతి





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ కామారెడ్డి వృక్షశాస్త్రం మరియు అటవీ శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఒకరోజు రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహించడం జరిగింది. 22 న "ఇక లాజికల్ డిస్రప్షన్ హ్యూమన్ హెల్త్: ఇన్వాసివ్ స్పీషీస్ అండ్ మెడిసినల్ ప్లాంట్స్ ఫర్ ఫ్యూచర్ గ్లోబల్ హెల్త్" అను అంశంపై ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ కరీంనగర్ వృక్ష విభాగము నుండి ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ మరియు డాక్టర్ పడాల తిరుపతి ముఖ్య వక్తలుగా వ్యవహరించారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత అని స్థానిక జాతులకు బదులు ఇతర జాతులు ఆవాసాలలో వేగంగా వృద్ధి చెందినట్లయితే ఆవరణ వ్యవస్థలు క్షీణిస్తాయని, ఔషధ మొక్కల విషయంలో సాంప్రదాయ జ్ఞానమును కొనసాగించుకోవాలి అని తెలియజేశారు. ప్రొఫెసర్ తిరుకోవెల శ్రీనివాస్ వివరిస్తూ ఔషధ మొక్కలు పురాతన కాలం నుండి మన భారత దేశంలో ప్రముఖ పాత్ర వహించి అనేక రకాల వ్యాధులకు విరుగుడుగా పని చేశాయని రాబోయే తరాలకు కూడా పరిశోధన ద్వారా ఔషధ లక్షణాలు గల మొక్కలను గుర్తించి వాటిని వృద్ధి చేయాలని తెలియజేశారు. డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూపరస్థానీయ/పరదేశి మొక్కల వల్ల స్థానిక మొక్కలకు అపాయం పొంచి ఉందని ఔషధ పోషక గుణాలు ఉన్నటువంటి రక్షించుకోవడం మన కర్తవ్యం అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కిష్టయ్య అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ విశ్వప్రసాద్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ దినకర్, శ్రీమతి శ్రీవల్లి, స్వాతి, శ్రీలత, వెన్నెల వర్షిని ,రమణ మనీషా మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు... వారిని....కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కల్వకుంట రామకృష్ణ మరియు వైస్ . ప్రిన్సిపల్ నితిన్, రాజయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గజిటెడ్ అద్యాపక సంఘం అధ్యక్షులు డాక్టర్ కడారు సురేందర్రెడ్డి అభినందించారు.

# జిల్లా ఆర్యవైశ్య మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా ఓరుగంటిలిజిల్లా ఆర్యవైశ్య మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా ఓరుగంటి చెన్నకేశవ



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ రీజనల్ చైర్మన్‌గాసేవలందిస్తున్నఓరుగంటిచెన్నకేశవరావునుపల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా నియమిస్తూ పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చందోలు వికేఎస్ ప్రకాష్ రావు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. 2026-2028 రెండు సంవత్సరాలు పదవిలో, కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. పదవీకాలంలో ఆర్యవైశ్య సంఘం ఆశయ సాధనకోసంఆర్యవైశ్యులను చైతన్యపరిచే విధంగా పనిచేయాలని చెన్నకేశవరావుకు ప్రకాష్ రావు సూచించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ వైభవాన్ని పెంపొందించి, ఆర్యవైశ్యులను జాగృతం చేయడంలో త్రికరణ శుద్ధిగా కృషి చేయాలన్నారు. చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా తనను ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చెన్నకేశవరావును పలువురు ఆర్యవైశ్యులు, జర్నలిస్టులు పట్టణ ప్రముఖులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 204 ఏ రీజనల్ చైర్మన్‌గాసేవలందిస్తున్నఓరుగంటిచెన్నకేశవరావునుపల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా నియమిస్తూపల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చందోలు వికేఎస్ ప్రకాష్ రావు బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. 2026-2028 రెండు సంవత్సరాలు పదవిలో కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. పదవీకాలంలో ఆర్యవైశ్య సంఘం ఆశయ సాధనకోసంఆర్యవైశ్యులను చైతన్యపరిచే విధంగా పనిచేయాలని చెన్నకేశవరావుకు ప్రకాష్ రావు సూచించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ వైభవాన్ని పెంపొందించి, ఆర్యవైశ్యులను జాగృతం చేయడంలో త్రికరణ శుద్ధిగా కృషి చేయాలన్నారు. చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం మీడియా కమిటీ వైస్ చైర్మన్ గా తనను ఎంపిక చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. చెన్నకేశవరావును పలువురు ఆర్యవైశ్యులు, జర్నలిస్టులు పట్టణ ప్రముఖులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నాగార్జునసాగర్ విజయపురి సౌత్ లో ట్రైబల్ వెలఫైర్ పి టి జి.. బాయ్స్ స్కూల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఎ శ్రీశైలం ప్రాజెక్టు అధికారి పి వి ఎస్ నాయుడు



పాఠశాల పనితీరును ప్రిన్సిపాల్ జోబు శామ్యూల్ ను మరియూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
ఈరోజు అనగా23.9.2026 ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల పి.టి.జి బాయ్స్ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. బాత్రూమ్స్ మరియు వాష్రూమ్స్ పరిశీలించినారు. అదే విధంగా కిచెన్ షెడ్ రిపేర్స్ పరిశీలించి త్వరగా పూర్తిచేయలాగున ఆదేశాలు జారిచేసారు . వంట సిబ్బందితో మాట్లాడి మెనూ విషయములు పూర్తిగా అమలుపరచాలని డిప్యూటీ వార్డన్ కి ఆదేశాలు ఇచ్చారు . తదుపరి ఉపాధ్యాయ సిబ్బందితో మాట్లాడి అకాడమిక్ విషయాలు తెలుసుకొని, పాఠశాలకు హాజరు కాకుండా ఇంటి వద్ద ఉన్న పిల్లలను వెంటనే బడికి పిలిపించాలని, తరగతి వారీగా వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసి పాఠశాలలో జరుగుతున్న ప్రతి కార్యక్రమాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్ళే బాధ్యతను ఆయా హౌస్ మాస్టర్ మరియు క్లాస్ టీచర్ తీసుకోవాలని తెలియజేయడం జరిగింది. పాఠశాల పరిశీలనలో సంతృప్తిని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోబు శామ్యూల్ మరియూ టీచర్స్ వంట సిబ్బంది పాల్గొన్నారు

# జగిత్యాల్ లో లక్ష్మీ గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు పలు గణేష్ మండపాల్లో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పలు గణేష్ మండపాలను సందర్శించి గణనాథుడిని దర్శించుకున్నారు. ముందుగా పట్టణంలోని శ్రీ లక్ష్మీ గణపతి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
అనంతరం పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు, భక్తులతో ఆమె మాట్లాడి గణేష్ నవరాత్రి వేడుకల వివరాలను తెలుసుకున్నారు.
గణనాథుడి ఆశీస్సులతో జగిత్యాల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహిస్తున్న నిర్వాహకులను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొల్లరపు స్వప్న గిరిధర్, బొలుసాని శ్రీనివాస్ స్థానిక నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఉప్పల వెంకటేష్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
కల్వకుర్తి మున్సిపాలిటీ ఐదవ వార్డు తిమ్మరాసి పల్లి గ్రామానికి చెందిన జాజాల చంద్రయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, ఉప్పల వెంకటేష్ వారి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.3000 ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిత్తారి శ్రీరాములు,శుద్ధ కంటి యాదయ్య,తుప్పలసీరియల్,చిత్తారి రామచంద్రం,మునగశెట్టి శ్రీనివాసులు,కనికళ్ళ కుమార్,దొడ్ల కృష్ణయ్య,పానుగంటి పరశురాములు,లింగం,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల మండలంలో పలు గణేష్ మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జగిత్యాల రూరల్ మండలంలోని జాబితాపూర్, పొలాస, తక్కల్లపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి సందర్శించారు
ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ, గణనాథుడి ఆశీస్సులతో జగిత్యాల నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న మండపాల నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల ముఖ్య నాయకులు, గ్రామస్తులు, యువత, మహిళలు, గణేష్ ఉత్సవాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వెల్దండ గ్రామ సర్పంచ్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
వెల్దండ మండల కేంద్రానికి చెందిన దండుగుల నారయ్య అనారోగ్యంతో బాధపడుతూ మరణించిన విషయం తెలుసుకున్న వెల్దండ గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ బుధవారం మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకుండా, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొయ్యల పుల్లయ్య,మారేపల్లి శ్రీనివాస్,మట్ట భరత్, రేవల్లి దర్గయ్య,రేవల్లి బాలరాజు , కనుగుల వెంకటయ్య,మట్ట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాండ్లి గ్రామంలో చెత్త బుట్టల పంపిణీ చేసిన సర్పంచ్ వెంకటేష్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
లోకేశ్వరం మండలంలోని రాయపూర్ కాంతి గ్రామంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ మరియు అధికారులచే గ్రామంలో ని చెత్త బుట్టలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్కరూ చెత్త బుట్టలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే గ్రామంలోని ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం జరిగిందని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొడదామని తెలిపారు ప్రతి ఒక్కరూ ఇంటి ముందర ఆవరణ శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండకూడదని తెలిపారు సర్పంచ్ పలు సూచనలు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణ నాయకులు రమేష్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# సాయిబాబా ఆలయం వద్ద కలశం కైవసం చేసుకున్న హాలియా క్లబ్ అధ్యక్షులు



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:
హాలియా: హాలియా పట్టణంలోని సాయిబాబా ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో హాలియా క్లబ్ అధ్యక్షులు పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా కలశాన్ని కైవసం చేసుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు, నిర్వాహకులు ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

ట్రైనెట్ న్యూస్
గురువారం,సెప్టెంబర్,24, 2026
www.trinetnews.com

# పోతంగల్ మండల్ ఉమ్మడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గంధపు దత్తు
## విలేకరులే ప్రజలకు సమాచార వారధి:-డాక్టర్ ఎం.ఏ. అకీమ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రం ఉమ్మడి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా గంధపు దత్తు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎం.ఏ. అకీమ్ పాల్గొని నూతన అధ్యక్షుడిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం.ఏ. అకీమ్ మాట్లాడుతూ.. ప్రజలకు సమాచారం అందించడం



జరుగుతుంది

# తీదేడు రామాలయానికి నూతన శోభ: ధ్వజస్తంభ తయారీ పనులకు శ్రీకారం



**- తీదేడు గ్రామ సర్పంచ్ ఉలపాల స్వప్న శేఖర్ రెడ్డి**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధికి మరింత ప్రాధాన్యత సంతరించుకుందని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి అన్నారు.

చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని రామాలయం వద్ద నూతన ధ్వజస్తంభం తయారీ పనులకు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఆలయ ఆధ్యాత్మిక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని నూతన ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని పేర్కొన్నారు. గ్రామంలో దేవాలయాల అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. నూతన ధ్వజస్తంభం తయారీ పనులు ప్రారంభం కావడంతో గ్రామ ప్రజలు,భక్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తిరుమణి పాపయ్య,మద్రు శ్రీనివాస రావు,పల్లగుట్టరాములు,సోనగంటికృష్ణమాచారి, మొరుపోజు లక్ష్మిపతి,మొరుపోజు రాజు,మునగాల రవి,సోనగంటి అనంతచారి,మునగాల అశోక్,వలమోని వెంకటయ్య,బృంగియాదగిరి,నాగసానిఈశ్వరయ్య,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గణపవరంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల మహా అన్నదానం ప్రారంభించిన జనసేన యువ నాయకులు చరణ్ తేజ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శబరిమలై చిత్ర పూజ 41 రోజుల దీక్షను పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు శ్రీ చరణ్ తేజ గారు ఈ పవిత్రమైన అన్నదానాన్ని స్వయంగా వడ్డించి లాంఛనంగా ప్రారంభించారు.

తొలిరోజు సుమారు 250 మంది దీక్షాపరులైన అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ గావించారు.

కఠిన నియమ నిష్టలతో 41 రోజుల పాటు దీక్షను ఆచరించే స్వాములకు సేవలందించడం ఎంతో పుణ్యప్రదమని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని చరణ్ తేజ ఈ సందర్భంగా పేర్కొన్నారు. 'స్వామియే శరణం అయ్యప్ప' శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగగా.. దీక్షా కాలం ముగిసే వరకు ఈ అన్నదాన సేవలు నిరంతరాయంగా కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరితోపాటు కమిటీ



సభ్యులు మండలనేని వెంకటేశ్వర స్వామి, మండలనేని శ్రీనివాసరావు, స్వామి తులం పూర్ణచంద్రస్వామి చక్రవరం శివన్నారాయణ స్వామి మాదేని చంద్రమౌళి స్వామి సిద్దు హనుమంతరావు స్వామి తదితరులు ఉన్నారు.

# ఆర్.వి.ఎస్.సి.వి.యస్ హైస్కూల్ హెచ్ఎం ఉప్పలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా స్థానం నరసింహారావు జయంతి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

చిలకలూరిపేట పట్టణంలోని ఆర్.వి.ఎస్.సి.వి.యస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉప్పలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం పద్మశ్రీ స్థానం నరసింహారావు జయంతి వేడుకలు పాఠశాలలో ఘనంగా జరిగాయి. జనవిజ్ఞాన వేదిక పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 'సాహితీ సాంస్కృతిక దశ దినోత్సవాల'లో భాగంగా ఐదవ రోజు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సభకు అధ్యక్షత వహించిన హెచ్ఎం వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించేలా పాఠశాల గ్రంథాలయానికి 40 బాలసాహిత్య గ్రంథాలను అందజేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ రంగస్థల నటుడు, నంది అవార్డు గ్రహీత ఈనాడు ప్రసాద్ ముందుగా స్థానం నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రంగస్థలంపై స్త్రీ పాత్రధారిగా స్థానం నరసింహారావు సాధించిన అద్భుత విజయాలను, ఆయన నటప్రస్థానాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జేవీవీ డివిజన్ అధ్యక్షులు ధూళిపాళ వెంకట్రావు, రాష్ట్ర ప్రచురణల విభాగం కన్వీనర్ డా.దార్ల బుజ్జిబాబు, ఉపాధ్యాయులు తంగళ్ళ సుధాకర హరి ప్రసాద్, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనం పర్యవేక్షించిన తహసిల్దార్ సవాయిసింగ్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**



బీర్కూర్ తాసిల్దార్ సవాయిసింగ్, రెవిన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ధర్మతజ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు బుధవారం మండల కేంద్రమైన బీర్కూరులో జరిగిన గణేష్ నిమజ్జనం సందర్భంగా పర్యవేక్షణ జరిపారు. సకాలంలో గణేష్ మండలి నిర్వాకులు గణేష్ నిమజ్జనం జరుపుకోవాలని ఆదేశించారు. తాసిల్దార్ ఆదేశం మేరకు గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు తొందరగా పూర్తి చేశారు. తహసిల్దార్ సవాయి సింగ్ ఆధ్వర్యంలో బాజన్ చెరువు వద్ద గణేష్ నిమజ్జనం చేశారు

## పల్నాడు జిల్లాలో భూ ఆక్రమణల ఆరోపణలు.. 'గురజాల' పరిధిలో విజిలెన్స్ విచారణ..!




**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

20192024 మధ్య గురజాల నియోజకవర్గ పరిధిలో భూ ఆక్రమణల ఆరోపణలపై విజిలెన్స్ విచారణ.

దాచేపల్లిలో 2 వేల ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములను ఆక్రమించి, ఆ భూములను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేసినట్లు ఆరోపణలు.

శ్రీనివాసపురం, పొందుగల, తంగెడ గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన విజిలెన్స్ అధికారులు.

ఆ భూముల ఆధారంగా రుణాలు పొందినట్లు కూడా ఆరోపణలు.

భూ వ్యవహారాలపై విజిలెన్స్ అధికారులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం.

# విద్యార్థుల్లో సేవాభావం పెంపొందించడమే లక్ష్యం త్రిపురాంతకంలో ఘనంగా 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

బీజేపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలు మార్కాపురం జిల్లా త్రిపురాంతకం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా సీనియర్ బీజేపీ నాయకులు సముద్రాల విశ్వనాథం, మార్కాపురం జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు పిచ్చయ్య, జిల్లా కార్యదర్శి సముద్రాల మల్లికార్జున, మండల ప్రధాన కార్యదర్శి దగ్గుల నాసర్ రెడ్డి, దళిత యువ నాయకులు గొట్టిముక్కల యోహాన్, అన్నా గురునాథం, దమ్ము కనకబాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాళ్లు



మాట్లాడుతూ విద్యార్థుల్లో విద్యతో పాటు సేవా భావం, సామాజిక బాధ్యత, నైతిక విలువలు పెంపొందించడం 'సేవా సంకల్ప్ అభియాన్' ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సమాజ సేవ, పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి స్వచ్ఛ భారత్‌శ్రమదానం నిర్వహించి పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాలను పరిశుభ్రం చేశారు. గ్రామ వీధుల్లో ప్లాస్టిక్ రహిత సమాజం, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణపై నినాదాలతో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అలాగే విద్యాసంస్థల ఆవరణలో పెద్ద ఎత్తున వృక్షారోపణ చేపట్టి మొక్కలను సంరక్షిస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. సమాజ శ్రేయస్సు, దేశ సేవకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని సామాజిక సేవా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల విద్యాధికారులు, విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఒంగోలు స్థానిక మున్సిపాలిటీ ఎన్నికలకు బలమైన మూడవ ప్రత్యామ్నాయ "థర్డ్ ఫ్రంట్" కి సన్నాహం సర్వం సిద్ధమైనట్టే

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

బుధవారం రోజు ఉదయం 10 గంటలకు ఒంగోలు విఐపి రోడ్డు నందు గల బిబి టవర్స్ లో "కొండూరి విశ్వసేన్" ఆధ్వర్యంలో థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేయాలని పిలుపునివ్వగా ప్రకాశం జిల్లాలో ఉన్న అన్ని దళిత భావజాలం కలిగిన బహుజన రాజకీయ పార్టీలు, దళిత సంఘాలు, ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ,ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ, బీసీవై పార్టీ, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ, ముస్లిం మైనార్టీ పార్టీలు తదితర రాజకీయ పార్టీలు ఏకమయ్యాయి అందరూ ముక్తకంఠంతో మూడవ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగి అగ్ర భావజాలం కలిగిన పార్టీలకు బుద్ధి చెప్పి భారత రాజ్యాంగాన్ని కాపాడే విధంగా ఒంగోలు నగర మేయర్ మరియు కార్పొరేట్ ఎన్నికలకు సిద్ధం అయ్యేవిధంగా ప్రణాళిక సిద్ధం చేశారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జై భీమ్రావు భరత్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు

కెవి, కృష్ణారావు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే మూడవ ప్రత్యామ్నాయ



ఫ్రంట్ అవసరమని ఈ దగా పాలకులకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలకు భరోసాని ఇచ్చే రాజకీయ శక్తిగా ఎదిగేందుకు జై భీమ్రా భారత్ పార్టీ ఎప్పుడు ప్రజాసేవ కోసం, ప్రజల ఆకాంక్ష నెరవేర్చే దానికోసం ఎప్పుడు వెనకాడబోదని చెప్పారు, నేడు ప్రజలకు కావాల్సింది తుచ్చల మైన రాజకీయాలు కాదు అని ప్రజలకు కావలసిన భరోసా రాజకీయాలు చేయడానికి వెనకాడబోమని అన్నారు, ప్రజలు కోరుకునే ప్రజాస్వామ్యాన్ని అందించడానికి పేద బడుగు బలహీన వర్గాలకు ఏ ఆపద వచ్చిన జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని అలాగే ఈ ఒంగోలు నగర స్థానానికి ఎన్నికలలో ప్రజలను ఏకం చేసేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం విశ్వసేన్



నిర్వహించగా, కార్యక్రమమునకు ఆల్ ఇండియా బి ఎస్ పి రాష్ట్ర నాయకులు ధరణికోట లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు,ఈ కార్యక్రమంలో జై భీమ్రావ్ భారత్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కేవీ కృష్ణారావు, బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా హరి, ఇండిపెండెంట్ లేబర్ పార్టీ నాయకులు దాసరి సుందరం, సిపిఐ నాయకులు ప్రభాకర్, సిపిఎం నాయకులు ముస్లిం నాయకులు, ఇండియన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత మహాసభ రాష్ట్ర కార్యదర్శి చిట్టిమాల సంపత్ కుమార్, రాష్ట్ర యాదవ సంఘం నాయకులు బొట్ల సుబ్బారావు, నాయి బ్రాహ్మణ నాయకులు తదితరులు కుల మత నాయకులు విరివిగా హాజరయి ప్రెస్ మీట్ నిర్వహించారు.

# ఉపాధ్యాయురాలిగా మారిన సర్పంచ్‌కు ఎమ్మెల్యే మందుల సామేలు సన్మానం

**- విద్యార్థుల భవిష్యత్తు కోసం చొరవ చూపడం అభినందనీయం**
**- తిరుమలగిరి మండల కేంద్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘన సన్మానం**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి మండలం మద్రికుంట తండా గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు పాఠశాల బయట తిరుగుతుండటాన్ని గమనించి, వారికి స్వయంగా విద్యాబోధన చేసిన గ్రామ సర్పంచ్ బానోతు రోజాలక్ష్మణ్ నాయక్ ను స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) మందుల సామేలు శాలువాతో ఘనంగా సన్మానించారు. దినపత్రికలో వచ్చిన కథనం ద్వారా ఈ విషయాన్నితెలుసుకున్నఎమ్మెల్యే,సర్పంచ్‌బాధ్యతాయుత మైనచొరవనుప్రత్యేకంగాఅభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వల్ల పిల్లల చదువు పాడవకూడదనే ఉద్దేశంతో, ఒక గ్రామ ప్రథమ పౌరురాలిగా సర్పంచ్ రోజా లక్ష్మణ్ నాయక్ స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడం ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. జిల్లా కలెక్టర్, అధికారుల తో మాట్లాడి పాఠశాలలో రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండే విధంగా, పాఠశాల గ్రామ అభివృద్ధికి సహకారిస్తానాని మాట



ఇస్తూ.. సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాంటి బాధ్యతాయుతమైన పనుల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న గారు ,జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావతు జుమ్మీ లాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, కౌన్సిలర్లు తిరుమణి యాదగిరి, కవిత వెంకటరెడ్డి, బత్తుల శ్రీనివాస్, కందుకూరి లక్ష్మయ్య, పత్తేపురం సుధాకర్, మాజీ కౌన్సిలర్ భాస్కర్ నాయక్ వివిధ గ్రామాల సర్పంచులు ధరావతు రామోజీ, గుగులోతు ప్రేమ్ ప్రసాద్, ధరావతు చిరంజీవి, ధరావతు సుజాత రాజశేఖర్, భూక్య బిచ్చు నాయక్, లావుడియా శ్రీలత బాలాజీ నాయక్, ఉపసర్పంచ్ సంధ్యశ్రీనివాస్,గ్రామ పార్టీ అధ్యక్షులు బానోతు భాస్కర్ నాయక్, ముఖ్య కార్యకర్తలు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం పురస్కరించుకొని జగ్గయ్యపేటలో సేవా కార్యక్రమాలు

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని జగ్గయ్యపేట పట్టణ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.

ప్రధాని మోదీ "సేవే సంకల్పం దేశమే ప్రథమం" అనే స్ఫూర్తితో ప్రజాసేవా కార్యక్రమాల్లో భాగంగా జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.

అనంతరం బస్టాండ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద బీజేపీ పార్టీ జెండా దిమ్మె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మరింత చేరువ కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనరల్ సెక్రెటరీ బీజేపీ అన్నే పాగా ప్రపుల్ల శ్రీకాంత్ మరియు ఎన్టీఆర్ జిల్లా సీనియర్ నాయకులు జిల్లా కోర్ కమిటీ మెంబర్ కీసర రాంబాబు మరియు జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షుడు రాజా మరియు పట్టణ ప్రధాన కార్యదర్శి కంబాల గోపి మరియు బీజేవైఎం ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు కీసర గోపి ఓబీసీ అధ్యక్షులు అన్నవరపు వెంకటేష్ మరియు




బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి గోపి సుభాష్ చంద్రబోస్ ఉపాధ్యక్షులు దుర్గా మణికంఠ మరియు సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీకృష్ణ, వేద సుబ్రహ్మణ్యం మరియు వెంకటేశ్వరరావు, కాసిన కృష్ణ, పైసాని కృష్ణ మరియు యశస్విని మరియు వాసవి మండల యువమోర్చా అధ్యక్షులు అన్నవరపు ఏడుకొండలు నాయకులు, కార్యకర్తలు, వివిధ మోర్చాల నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు, క్రీడాకారులపై అవమానాన్ని ఖండిస్తూ గుంటూరులో నిరసన ర్యాలీ.. 'జగన్ దిష్టిబొమ్మ' దహనం..!

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
టీడీపీ కార్యాలయం ఎదుట పారాస్పోర్ట్స్ రాష్ట్ర అధ్యక్షుడు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ 'గోనుగుంట్ల కోటేశ్వరరావు' ఆధ్వర్యంలో నిరసన. నిరసనలో పెద్దసంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపిన పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు, విభిన్న ప్రతిభావంతులు, పారా క్రీడాకారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు. ఉపాధ్యాయులు, క్రీడాకారుల గౌరవాన్ని కాపాడాలని నిరసనకారుల డిమాండ్.



# చిగురుమామిడిలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల సందడి



**- కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ కనకయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆకవరం భవానిశివప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా స్మార్ట్ రేషన్ కార్డులు ఉపయోగపడతాయని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. రేషన్ సరుకుల పంపిణీతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు రేషన్ కార్డు కీలకమైనదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చిట్టుమల్ల రవీందర్, డైరెక్టర్ పోటు మల్లారెడ్డి, మండల తహసీల్దార్ కనకయ్య, ఉప సర్పంచ్ కాషబోయిన విజయలక్ష్మిరాజు పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు పాతరవేణి అనిల్, నాగెల్లి హరీష్, దున్నపోతుల సౌందర్య, కనుమల్ల లావణ్య, పెనుకుల శ్రీనివాస్, వేల్పుల భాగ్య, రాకం అనిల్ కుమార్, రాకం అంజమ్మ, చెరుకు సమ్మయ్య, స్థానిక జీపీ ఓ రమేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కె. రమేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# దేవిచౌక్ దుర్గమ్మవారి పందిరిరాట మహోత్సవంలో పాల్గొన్న కంబాల





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
గోకవరం దేవీచౌక్‌లో కొలువుతీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన, పందిరిరాట మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలుత దేవీచౌక్‌లోని శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన ఆయన, అనంతరం పందిరిరాట మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించే పవిత్ర వేడుకలని అన్నారు. శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలనిఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలతో గోకవరం ప్రాంతంలో శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, అభివృద్ధి నెలకొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, సిబ్బంది, తదితరులు

# మోతే: లంబోదరుడికి 108 రకాల ప్రసాదాలతో నైవేద్యం





**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
వేల్పూర్ మండలం మోతే గ్రామంలో శ్రీ గణేష్ మండలి ఆధ్వర్యంలో లంబోదరుడికి 108 రకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు భాగంగా గ్రామానికి చెందిన మహిళలు నిష్ఠతో పిండి వంటలు తయారుచేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కే పరంజ్యోతి కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం చేశారు అధిక సంఖ్యలో ప్రజలు, యువత పెద్దలు పాల్గొని ఈ పూజను విజయవంతం చేశారు.

# గొల్లపల్లిలో గణపతి లడ్డుకి భారీ డిమాండ్

**- రూ.42,116కు 'పెద్ద లడ్డు'..**
**- రూ.25,116కు 'చిన్న లడ్డు'**
**- కలశం రూ.17,116.**
**- గణపతి కలం రూ.6,516**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
బాణావత్ మల్లేష్ సెప్టెంబర్ 23 శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో కొలువైన గణపతి స్వామివారి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డు వేలం పాట భక్తుల సందడి మధ్య ఘనంగా జరిగింది. గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అనంతుల శ్రీను గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం పాటలో భక్తులు పోటాపోటీగా పాల్గొని స్వామివారి ప్రసాదాలను దక్కించుకున్నారు. పెద్ద లడ్డుకు రూ.42,116 వేలం పాటలో పెద్ద లడ్డును అనంతుల జంగయ్య, తండ్రి రాములు దక్కించుకున్నారు. లడ్డును దక్కించుకునేందుకు భక్తులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేలం పాట ఆసక్తికరంగా సాగింది. చిన్న లడ్డు రూ.25,116 చిన్న లడ్డును ఆల్వాల కాటం, తండ్రి చిన్న సత్తయ్య దక్కించుకున్నారు. గణపతి కలశాన్ని అనంతుల సత్యనారాయణ, తండ్రి జంగయ్య రూ.17,116కు దక్కించుకున్నారు. అలాగే గణపతి కలంను వాకిటి శ్రీశైలం, తండ్రి నర్సింహ్మా రూ.6,516కు దక్కించుకున్నారు. వేలం పాటలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గణపతి స్వామివారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. శ్రీ ఆంజనేయస్వామి ఆలయ గణేశా కమిటీ, గొల్లపల్లి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ప్రశాంతపురి తండాలో ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు







**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
చింతపల్లి మండల పరిధిలోని ప్రశాంతపురి తండాలో వినాయక ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతం స్వామివారి నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఎనమిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వినాయక మండపం వద్ద జరిగిన వేలంపాటలో పెద్ద లడ్డును కేతావత్ రమేష్ తండ్రి రంగా 26వేలకు దక్కించుకున్నారు. చిన్న లడ్డును మాజీ సర్పంచ్ కేతావత్ జగన్నాథ్ తండ్రి వస్రం 8 వేల రూపాయలకు దక్కించుకున్నారు. కలశంను కేతావత్ విజయ్ తండ్రి పూర్య 14 వేల రూపాయలకు వేలం పాటలో పాట పాడికైవసం చేసుకున్నారు.

డప్పు వాయిద్యాలు, కోలాటాలు, యువకుల నృత్యాల మధ్య తండాలోని ప్రధాన వీధుల గుండా స్వామివారి ఊరేగింపు శోభాయాత్ర కన్నుల పండువగా సాగింది.మహిళలు, పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా గ్రామస్తులంతా ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. తీన్‌మార్ డ్యాన్సులు, భక్తి గీతాలతో తండాలో పండుగ వాతావరణం నెలకొంది.

శోభాయాత్ర అనంతరం సమీపంలోని చెరువు వద్ద వేద మంత్రోచ్చారణల మధ్య వినాయకుడిని నిమజ్జనం చేశారు. "గణపతి బప్పా మోరియా.. అంటూ వచ్చే ఏడాది మళ్లీ రావాలని భక్తులు నినాదాలు చేశారు.గణనాథుడికి తండావాసులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేతావత్ శ్రీను నాయక్, మాజీ సర్పంచ్ కేతావత్ జగన్ నాయక్, ఉప సర్పంచ్ బానావత్ జ్యోతి రవి,ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు కేతవత్ శ్రీను నాయక్, వార్డు సభ్యులు కేతావత్ లచ్చిరామ్,, బాల్ సింగ్, ముఖ్య నాయకులు కె.లాలూ నాయక్, కె.అనిల్, కె.బాల్ సింగ్, ఇస్లావత్ జంగా, కె.శ్రీహరి, కె.నవీన్, కె.ప్రవీణ్, కె.నితిన్, కె.సునీల్, బాణావత్ ప్రవీణ్, కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఒంగోలులో ఘనంగా విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (అదాలత్)



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేయడమే విద్యుత్ శాఖ ప్రధాన ధ్యేయమని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) చైర్మన్ ఎస్. విక్టర్ ఇమ్మానియేల్ స్పష్టం చేశారు. ఒంగోలు డివిజన్‌లోని సర్కిల్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక ఆధ్వర్యంలో 'విద్యుత్ అదాలత్' కార్యక్రమం నిర్వహించారు. ఈ అదాలత్‌లో ఒంగోలు డివిజన్ పరిధిలోని పలు గ్రామాల నుంచి హాజరైన వినియోగదారులు తమ సమస్యలపై మొత్తం 9 అర్జీలను సమర్పించారు. వీటిలో 4 సమస్యలను ఉన్నతాధికారుల సమక్షంలో అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. మిగిలిన 5 అర్జీలను సంబంధిత అధికారులు త్వరితగతిన క్షేత్రస్థాయిలో పరిశీలించి, సత్వరమే పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకోవాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక సభ్యులు డి. కృష్ణా నాయక్, ఆర్థిక సభ్యులు కృష్ణ, స్వతంత్ర సభ్యులు / సునీత, కట్ట వెంకటేశ్వర్లు ఎస్ ఈ /ఆపరేషన్ /ప్రకాశం , మాకినేని హరిబాబు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్) ఒంగోలు వీరితో పాటు వివిధ మండలాల అసిస్టెంట్ ఇంజనీర్లు (ఏఈ లు), విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**- కంట్రోల్ రూమ్ నిర్వహణను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**
**- ప్రజల నుంచి అందే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలి**
**- వర్షపాత వివరాలను ప్రతి గంటకూ నమోదు చేసి సంబంధిత అధికారులకు, మీడియాకు అందించాలి**
**- లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**- అత్యవసర సమాచారాన్ని కంట్రోల్ రూమ్ 9154970454 కి అందించాలి.**



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పరిశీలించి, వర్షాల పరిస్థితి, ప్రజల నుంచి ఇప్పటివరకు అందిన ఫిర్యాదులు, వాటిపై అధికారులు తీసుకున్న చర్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, సంబంధిత శాఖలకు సమాచారం చేరవేయడం, వాటిపై తీసుకున్న చర్యలను పర్యవేక్షించడం వంటి అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత అధికారులకు వెంటనే చేరవేసి, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

కంట్రోల్ రూమ్ నుంచి వైర్లెస్ సెట్ ద్వారా డివిజనల్ స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, జిల్లాలో నెలకొన్న పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి స్థాయిలో అధికారులు పరస్పరం సమన్వయం చేసుకుంటూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. జిల్లాలో నమోదవుతున్న వర్షపాత వివరాలను ప్రతి రెండు గంటలకు ఒకసారి క్రమం తప్పకుండా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో నమోదైన వర్షపాత వివరాలను సంబంధిత అధికారులకు, మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. వర్షపాతానికి సంబంధించిన సమాచారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా కంట్రోల్ రూమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు, వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చోట ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీటి ప్రవాహం, రహదారుల పరిస్థితి, ప్రజల రాకపోకలకు ఎదురయ్యే ఇబ్బందులను ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు ప్రజలకు తక్షణ సహాయం అందేలా అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైన సందర్భాల్లో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వర్షాల పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణలో కంట్రోల్ రూమ్ కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌లో విధులు నిర్వహించే సిబ్బంది 24 గంటలూ అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి అందే సమాచారం, ఫిర్యాదులను సంబంధిత అధికారుల దృష్టికి తక్షణమే తీసుకెళ్లాలని సూచించారు.

ప్రజలకు అవసరమైన సహాయం, సమాచారం సకాలంలో అందేలా కంట్రోల్ రూమ్ వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా సమాచార శాఖ, విజయవాడ నుండి జారీ చేయడమైనది.

# న్యాయం కోసం బార్లు.. ప్రజల సమస్యలకు మాత్రం పరిష్కారం లేదా?

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**
ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి: వత్సవాయి పోలీస్ స్టేషన్ చుట్టూ న్యాయం కోసం వచ్చే ప్రజలను బార్లతో అడ్డుకుంటున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్లు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుంటున్నారే తప్ప తమకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు.

అదే సమయంలో పై అధికారులు లేదా రాజకీయ నాయకుల నుంచి ఫోన్ కాల్స్ వస్తే మాత్రం వెంటనే స్పందించి, సంబంధిత వ్యక్తులపై వేగంగా చర్యలు తీసుకుని, కొద్ది సమయంలోనే ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు తమ సమస్యలపై మాట్లాడేందుకు పోలీస్ స్టేషన్‌కు వస్తే మాత్రం "సార్, మాట్లాడాలి" అని వచ్చిన వారిని కూడా పట్టించుకోకుండా లైట్ తీసుకుని లోపలికి వెళ్లిపోతున్నారనే విమర్శలు ఉన్నాయి.





సబ్-ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరరావు వ్యవహారశైలిపై మండల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సాధారణ ప్రజలకు ఒక విధానం, పలుకుబడి ఉన్నవారి ఫోన్ కాల్స్‌కు మరో విధానం ఎందుకు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, ప్రతి ఒక్కరికీ చట్టప్రకారం సమానంగా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై పై అధికారులు వెంటనే స్పందించి, వత్సవాయి పోలీస్ స్టేషన్‌లో ప్రజల ఫిర్యాదుల పరిష్కారం మరియు పోలీసుల వ్యవహారశైలిపై తగిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం,సెప్టెంబర్,24, 2026

www.trinetnews.com

# సర్వీస్ ఇనాం బాధితుల సమస్య ప్రభుత్వ దృష్టిలో ఉంది త్వరలోనే పరిష్కారం అవుతుందని వెల్లడి



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

జగ్గయ్యపేట: సర్వీస్ ఇనాం బాధితుల సమస్య ప్రభుత్వ పరిశీలనలో ఉందని త్వరలోనే ఇది పరిష్కారం అవుతుందని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ చెప్పారు.
రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించిందని 22 ఏ జాబితాలలో ఉన్న భూములను ఒక్కొక్కటిగా విముక్తి చేస్తుందని చెప్పారు. మంగళవారం రాత్రికి జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ఆధ్వర్యంలో సర్వీస్ ఇనాం బాధిత సంఘం నేతలు కలెక్టర్ ఆహ్వానం మేరకు కలిసి తమ సమస్యలను విన్నవించారు. 1956 రైత్వారి పట్టాలు ఇవ్వటంతో వాటిని నమ్మి కొనుగోలు చేసిన లక్షలాదిమంది 2016 చట్టం వల్ల ఈ రోజున రోడ్డున పడ్డారని తెలిపారు. ఇవేవీ దేవాదాయ శాఖ కు చెందిన భూములు కావని స్పష్టం చేశారు. ప్రభుత్వం 22 ఏ నుంచి అనేక భూములకు విముక్తి కల్పిస్తుందని, పదేళ్లుగా పడుతున్న క్షోభను గమనించి తమ భూములపై ఉన్న నిషేధాన్ని కూడా ఎత్తివేయాలని కోరారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్య అని పరిష్కారానికి ప్రభుత్వం దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో తాము కూడా ఈ భూములపై ఒక నివేదిక తెప్పించుకొని ప్రభుత్వానికి సమర్పిస్తామని తెలిపారు. బాధితులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని త్వరలోనే ఈ భూములకు విముక్తి లభిస్తుందని తెలిపారు. బాధిత నేతలు 16/2013 చట్టాన్ని పూర్తిగా రద్దు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని, గతంలో తెచ్చిన ఆర్డినెన్స్ కు ఈ చట్టానికి పెద్దగా తేడా లేదని వివరించారు. సమా సమావేశంలో బాధితుల తరఫున చింతపల్లి ప్రసాద్, యలవర్తి అచ్యుతరామయ్య, వరగాని సుధాకర్, నూకల బాల కృష్ణ, కాకరపర్తి వెంకట రమేష్, కళ్యాణం మురళి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని నివారించాలి విద్యార్థుల నృత్యం, స్క్రిప్ట్ ద్వారా ప్రజలకు అవగాహన

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో బాయ్స్ హైస్కూల్ విద్యార్థులు నృత్యం మరియు ప్రత్యేక స్క్రిప్ట్ ద్వారా ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా ప్లాస్టిక్ బ్యాగ్ లకు ప్రత్యామ్నాయంగా వినియోగించేందుకు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సుబ్బారావు జ్యూట్ బ్యాగులను అందజేశారు. అనంతరం దుకాణ యజమానులకు గులాబీ పువ్వులతో పాటు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసి, ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు బదులుగా పర్యావరణహితమైన జ్యూట్ బ్యాగులను వినియోగించాలని సూచించారు.





ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిస్తూ, ఒక్కసారి ఉపయోగించి పారేసే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులకు ప్రతి ఒక్కరూ స్వస్తి పలకాలని, మార్కెట్‌కు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా జ్యూట్ లేదా ఇతర పునర్వినియోగ బ్యాగులను వెంట తీసుకెళ్లాలని కోరారు. మన ఇంటి నుంచే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించే అలవాటును ప్రారంభించి, మన పట్టణాన్ని పరిశుభ్రంగా, పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
"ప్లాస్టిక్ వద్దు పర్యావరణం ముద్దు, జ్యూట్ బ్యాగ్ వాడండి ప్రకృతిని కాపాడండి" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి వి వి డి ప్రసాద్ రావు, శానిటరీ ఇన్స్పెక్టర్ వి నాగరాజు మరియు సచివాలయ సిబ్బంది, విద్యార్థులు మరియు దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# రామ్ రావు మహారాజ్ ఘణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

నిజామాబాదు జిల్లా పోతంగల్ మండలంలోని జల్లాపల్లి తండాలో రామ్ రావు మహారాజ్ ఘణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదానంతరం కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడంతో ఈ అన్నదాన కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావడం జరిగింది,కార్యక్రమానికి విచ్చేసిన కొందరికి కమిటీ తరపున శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గంట రంఘా రావు, సుమన్, దినేష్,రాజు నాయక్,కారోబారి యస్వంత్ మాలోవత్, సీతారాం, సంగ్రం నాయక్,జల్లపల్లి అబాది సర్పంచ్



బర్మవత్ వివేక్,మాజీ ఎంపీటీసీ పట్నం రాములు, మాజీ ఎంపీటీసీ ధరవత్ రాములు, ఉపసర్పంచ్ రవి,పోతంగల్ మండల్ ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షులు బర్మవత్ శేషరవు,విజయ్, పాకీరా,కె. కిషన్, పి. గణేష్,అశోక్, బర్మవత్ దేవిదాస్,మాలోవత్ కిషన్

# యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా షాహిద్ భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడుదాం

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**



బుధవారం నాడు నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్ 119వ జయంతి సందర్భంగా అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ పి డి ఎస్ యు పివైఎల్ పి ఓ డబ్ల్యు ల ఆధ్వర్యంలో సదస్సు ను నిర్వహించడం జరిగింది. సదస్సుకు పి ఓ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు బి.నాగమణి అధ్యక్షత వహించారు.
ఈ సదస్సులో ముఖ్య వక్తగా సి.పి.ఐ (ఎం.ఎల్) మాస్ లైన్ బోధన్ డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ మాట్లాడుతూ అమెరికా ఆధిపత్య ధోరణులు, యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. షాహిద్ భగత్ సింగ్ చూపిన ధైర్యం, త్యాగం, సామాజిక మార్పు కోసం సాగించిన పోరాట స్ఫూర్తితో యువత, విద్యార్తులు, మహిళలు ముందుకు సాగాలని, ప్రపంచంలో శాంతి, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం కోసం ప్రజల ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు బి. నాగమణి తో పాటు ప్రగతిశీల మహిళా సంఘం నాయకులు కళావతి, లక్ష్మి లు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పుగూడెం లో ఘనంగా వినాయక నిమజ్జనం



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలోని గుండగాని మహేందర్ ఇంటి ముందు ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి భక్తిశ్రద్ధలతో ప్రతిరోజూ స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. లడ్డూ వేలం పాటలో పాల్గొన్ని గుండగాని అమరేందర్-కరుణ దంపతులు కైవసం చేసుకున్నారు .దీంతోగ్రామంలోభక్తి,ఆనందోత్సాహాలతోకళకళలాడింది. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో శ్రీ వినాయక విగ్రహాన్ని మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. భక్తులు 'గణపతి బప్పా మోరియా.. మంగళమూర్తి మోరియా' అంటూ నినాదాలు చేస్తూ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గుండగాని అమరేందర్, గుండగానిఅవిలయ్య,గుండగానిమిన్నయ్య,గోపాల్,మల్లయ్య,శంభయ్య,లక్ష్మీనర్సు,మద్దెలరాములు,సోమరాములు, మహేందర్,శ్రీకాంత్,శ్రీనివాస్,వంశీ,క్రాంతికుమార్,రామకృష్ణ,లోకేష్,రిత్విక్,కార్తీక్,యశ్వంత్,పృథ్వీరాజ్,తదితరులు మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఇనాం బాధితుల సమస్యను పరిష్కరించాలి

**- పట్టాదారులపై నమ్మకంతో భూములు కొనుగోలు చేసిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

**జగ్గయ్యపేట:** ఇనాం భూముల సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కోరారు.
జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన ఇనాం బాధితులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో బుధవారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ , ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ను వారి వారి కార్యాలయాల్లో కలిసి తమ సమస్యలను వివరించారు.

**ఈ సందర్భంగా ఇనాం బాధితులు మాట్లాడుతూ..**

తాము ఎన్నో సంవత్సరాలుగా ఇనాం భూములకు సంబంధించినసమస్యలతోఇబ్బందులుఎదుర్కొంటున్నామని, పట్టాదారుల వద్ద భూములు ఉన్నాయనే నమ్మకంతో చట్టబద్ధంగా కొనుగోలు చేసుకున్నామని తెలిపారు. అయితే ప్రస్తుతం అమలులో ఉన్న చట్టపరమైన నిబంధనల కారణంగా భూముల విషయంలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, తమ కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

**ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ..**





ఇనాం బాధితులు ఎదుర్కొంటున్న సమస్య నిజమైనదని, దీనిపై ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి తగిన పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
పట్టాదారులు ఉన్నారని, భూములకు సంబంధించిన హక్కులు తమకు ఉన్నాయని నమ్మి అనేకమంది ప్రజలు భూములను కొనుగోలు చేశారని ఎమ్మెల్యే తెలిపారు. తమ జీవితకాల సంపాదనను వెచ్చించి భూములు కొనుగోలు చేసిన సామాన్య ప్రజలు ప్రస్తుతం చట్టంలోని కొన్ని నిబంధనల కారణంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి రావడం బాధాకరమన్నారు.
"పట్టాదారులపై నమ్మకంతో ప్రజలు భూములు కొనుగోలు చేశారు. కొనుగోలు సమయంలో తమకు ఎటువంటి సమస్య ఉండదని భావించారు. ఇప్పుడు చట్టపరమైన నిబంధనల కారణంగా వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది కేవలం ఒకరి సమస్య కాదు.. అనేక కుటుంబాలకు సంబంధించిన సమస్య. కాబట్టి ప్రభుత్వం దీనిని ప్రత్యేకంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి" అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కోరారు.
ప్రస్తుత చట్టపరమైన నిబంధనల వల్ల ఇనాం భూముల కొనుగోలుదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించే విధంగా అవసరమైన చట్ట సవరణలు లేదా తగిన మార్గదర్శకాలు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.
బాధితుల సమస్యను సంబంధిత మంత్రులు, అధికారులు, పార్టీ రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వారా పరిష్కారం లభించేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే చట్టపరమైన అంశాలను ప్రభుత్వం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు.
ఇనాం బాధితులు తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రభుత్వాన్ని కోరారు.

# తిరుపతి జిల్లా కలెక్టర్ ను కలిసిన గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లును భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ బుధవారం కలెక్టర్ కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికావడం తన సొంత జిల్లాకు చెందిన రైతులకు ఎంతో ఆనందాన్ని కలిగించే విషయమని పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా రైతుల చిరకాల స్వప్నం సాకారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు కేవలం ఒక సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదని, రైతుల భవిష్యత్తు, పంటల



భద్రత, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో ముడిపడిన ఆశాకిరణమని అన్నారు. రైతుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాల్లో తన వంతు సహకారం ఎప్పటికీ ఉంటుందని కలెక్టర్ వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. రైతుల కళ్లలో కనిపించే ఆనందమే అభివృద్ధికి అసలైన కొలమానమని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు సమన్వయంతో పనిచేసినప్పుడే అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయికి చేరుతాయని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు.

# ప్లాస్టిక్ నివారణలో అంక్సాపూర్ యూత్ భేష్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**



వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామంలోని ప్లాస్టిక్ నిషేధిస్తూ తీసుకున్న నిర్ణయం భాగంగానే సమాజంలోని మార్పు కోసం ఒక అడుగు వేసిముందుకు వచ్చిన అంక్సాపూర్ యువ కళ్యాణ్ యూత్ సభ్యులు నిరూపించుకున్నారు.గ్రామంలోని ప్లాస్టిక్ వినియోగాన్ని చెక్కు పెడుతూ గ్రామ పంచాయతీకి స్టీల్ ప్లేట్లు350,స్టీల్ గ్లాసులు350 విరాళంగా అందజేశారు.గ్రామంలో పెళ్లిళ్లకు కానీ వేరే శుభకార్యాలకు ఇకనుండి వీటినే వాడాలని సూచించారు.ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే మాలక్ష్యం అని ప్లాస్టిక్ భూతం ఎన్నో అనర్థాలను తెచ్చిపెడుతుందని అన్నారు.మేము వేసే ప్రతి అడుగు ప్లాస్టిక్ నివారణ కోసమని ప్రతి గ్రామానికి మాగ్రామం ఆదర్శంగా నిలవాలని అన్నారు. యూత్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారూ పాలకవర్గం
సభ్యులు.ఈకార్యక్రమంలో సర్పంచ్ తిట్ల శ్రీనివాస్ ఉపసర్పంచ్ నేరెళ్ల చిన్న రాజేశ్వర్, వార్డు మెంబర్లు మోహన్, బుట్టి మధు, బుట్టి మైపాల్, బబ్బులు శ్రీనివాస్, తిట్ల విజయ్ కుమార్, తిట్ల సంతోష్, చెడిమెల భువనశ్రీ, తిట్ల హరిప్రియ, బుట్టి మౌనిక, నర్సుబాయ్, యువ కళ్యాణ్ యూత్ మెంబర్స్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో గణనాథులకు గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు



**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఏడ్మ సత్యం తో కలిసి ప్రత్యేకంగా దర్శించుకుని,గణనాథునికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులు,భక్తులతో కలిసి



గణపతి ఆశీస్సులు పొందారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని కల్వకుర్తి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగులు నాయక్,కల్వకుర్తి కౌన్సిలర్ రామ్ నాయక్,మాజీకౌన్సిలర్తాహిర్అలీ,మాజీసర్పంచ్అంజినాయక్,కృష్ణనాయకులుబాలు,మహేష్,శ్రీను,సాయి,మొగులలీ,గణేష్,అనిల్, సాయి కుమార్,మధు,కార్తీక్,రాజు,అంజి,నితిన్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# తూఫాన్ కారణంగా విద్యుత్ సిబ్బంది అలర్ట్

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 23:**

ది 23.09.2026 తేదీన తూఫాన్ కారణంగా జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గ పరిధిలో విద్యుత్ అంతరాయం కాకుండా ముందస్తు చర్యగా విద్యుత్ సిబ్బంది సిద్ధం గా ఉన్నారు.
స్థానిక చిల్లకల్లు విద్యుత్ సబ్ స్టేషన్ లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర ఆధ్వర్యం లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు మరియు అసిస్టెంట్ ఇంజనీర్లు ,విద్యుత్ సిబ్బంది, గుత్తేదారులు అప్రమత్తంగా ఉండి విద్యుత్ సరఫరా లో అంతరాయం



తలెత్తితే యుద్ధ ప్రాతిపదికన సరఫరా పునరుద్ధరించడానికి సంబందిత మెటీరీయల్ తో సిద్ధంగా ఉన్నారు. విద్యుత్ అంతరాయ సమస్యలు ఉన్నచో వినియోగదారులు ఈ క్రింద ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరడమైనది.
ఈ ఈ వి జె ఎ రూరల్ - 9440812085
డీవై .ఈ ఈ జగ్గయ్యపేట - 9440812102
ఎ ఈ జగ్గయ్యపేట- 9440814271
ఎ ఈ చిల్లకల్లు - 9440812147
ఎ ఈ పెనుగంచిప్రోలు - 9440812145
ఎ ఈ వత్సవాయి - 9440812146

# శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వసుంధరాదేవి

# ఎస్‌వీబీసీ చైర్మన్ శ్రీధర్‌వర్మకు అభినందనలు

**తిరుమల, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
తిరుమలలో వైభవంగా జరుగుతున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ప్రముఖ సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధరాదేవి బుధవారం పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎస్‌వీబీసీ చైర్మన్ బి. శ్రీధర్‌వర్మ తన కుటుంబసభ్యులతోకలిసివసుంధరాదేవిని మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు పొందారు. ఎస్‌వీబీసీ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీధర్‌వర్మను ఆమె అభినందించి, బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.
శ్రీధర్‌వర్మ వసుంధరాదేవి కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. నందమూరి కుటుంబంపై శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. శ్రీధర్‌వర్మతోపాటు ఆయన కుటుంబ సభ్యులను కలుసుకోవడం పట్ల వసుంధరాదేవి సంతోషం వ్యక్తం చేశారు.



ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ముద్దాడ రవిచంద్ర, జేఈవో శరత్, చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, టీటీడీ బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌తోపాటు పలువురు పాలకమండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు

# సాయిబాబా ఆలయం వద్ద కలశం కైవసం చేసుకున్న హాలియా క్లబ్ అధ్యక్షులు



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: హాలియా పట్టణంలోని సాయిబాబా ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో హాలియా క్లబ్ అధ్యక్షులు పొట్టుముత్తు వెంకటేష్ గుప్తా కలశాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులు, నిర్వాహకులు ఆయనకు అభినందనలు తెలిపారు.
కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

# ఎస్ ఐ ఆర్ 2 సమీక్షా సమావేశంలో పాల్గొన్న శ్రీ మర్రి శశిధర్ రెడ్డి

**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్ సెప్టెంబర్,23.**
ఎస్ ఐ ఆర్ 2 పై ఈరోజు సికింద్రాబాద్ హరిహర కళా భవన్ లోని మున్సిపల్ కార్యాలయంలో అమీర్‌పేట్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ మరియు సనత్‌నగర్ ఈ ఆర్ ఓ శ్రీమతి సుజాత గారి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ విధానంపై చర్చించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, ఎన్ ఎం డి సి మాజీ ఉపాధ్యక్షులు మరియు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ మర్రి శశిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న నోటీసులను సంబంధిత ఓటర్లకు వెంటనే అందజేయాలని సూచించారు. నోటీసులు అందజేసిన వారి నుండి త్వరితగతిన జవాబులు తీసుకోవాలని కోరారు. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటును కూడా కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఒకవేళ అర్హత కలిగిన ఓటును తొలగిస్తే వారి తరపున పోరాడటానికి సిద్ధంగా




ఉన్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ ఓ గాయత్రీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమిలి ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ. దయానంద్, ఇతర నాయకులు ఆకుల మహేష్, క్రాంతి కుమార్, వి. దయానంద్ రావు, శ్రీమతి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# ‘డిజిటల్ గవర్నెన్స్’లో రోల్ మోడల్ గా తెలంగాణ

**-ఇంటి ముంగిటకే ‘మీ సేవా’ సేవలు**
**- తొలి దశలో ‘క్యూర్’ ప్రాంతాల్లో అమలు**
**-మీ సేవా డోర్ డెలివరీ సర్వీసెస్’ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
“గుడ్ గవర్నెన్స్” కు టెక్నాలజీని జోడించి ‘డిజిటల్ గవర్నెన్స్’లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పౌర సేవల్ని నేరుగా ఇంటి ముంగిటకే చేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. బుధవారం బాగ్ లింగంపల్లిలోని ఆర్టీసీ కళ్యాణ మండపంలో ‘మీ సేవా డోర్ డెలివరీ సర్వీసెస్’ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాలనలోనూ అనేక విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నామన్నారు. అడ్మినిస్ట్రేషన్ కు టెక్నాలజీని జోడించి పారదర్శకత, జవాబుదారీతనం, సుపరిపాలనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రభుత్వం, యంత్రాంగమే నేరుగా ప్రజల దగ్గరికే వెళ్లేలా ఈ ‘డోర్ డెలివరీ సర్వీసెస్’కు శ్రీకారం చుట్టామన్నారు. 1100 టోల్ ఫ్రీ నంబర్ లేదా మీ సేవ పోర్టల్



ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటే... జనన/మరణ ధృవీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికేట్లు, ఈసీ కాపీలు, పోలీసు శాఖ సేవలు, ఐజీఆర్‌ఎస్ రిజిస్ట్రేషన్లు తదితర మీ సేవా సేవలను ఇంటి దగ్గరే అందిస్తామన్నారు. ఇందుకోసం 70 మందికి పైగా మీ సేవ ఏజెంట్లు, మీ సేవ వీఎల్‌ఈలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. తొలిదశలో ‘క్యూర్’ ప్రాంతాల్లో ఈ సేవలను ప్రారంభిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకూ విస్తరిస్తామన్నారు. పౌరులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకుని... ఇంటి నుంచే పౌర సేవల్ని పొందాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఐటీఈఅండ్ సీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి, మీ సేవా కమిషనర్ రవి కిరణ్, టీజీటీఎస్ ఎండీ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ముగిసిన భారత్--శ్రీలంక నౌకాదళ విన్యాసం ‘స్లైనెక్స్-26’

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
భారత్--శ్రీలంక దేశాల మధ్య నిర్వహించిన 13వ ద్వైపాక్షిక సముద్ర నౌకాదళ విన్యాసం ‘స్లైనెక్స్-26’ సెప్టెంబర్ 21న విశాఖపట్నంలో ముగిసింది. సెప్టెంబర్ 17 నుంచి 21 వరకు నిర్వహించిన ఈ విన్యాసం ద్వారా రెండు దేశాల నౌకాదళ సిబ్బంది వృత్తిపరమైన అంశాలపై పరస్పరం చర్చించడంతోపాటు అత్యుత్తమ కార్యాచరణ పద్ధతులను పంచుకున్నారు. ఇరు నౌకాదళాల మధ్య సమన్వయం, పరస్పర కార్యాచరణ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరుచుకున్నారు.
విన్యాసంలోని హార్బర్ దశలో భారత నౌకాదళం, శ్రీలంక నౌకాదళం మధ్య వృత్తిపరమైన చర్చలు, పరస్పర నౌకల సందర్శనలు, క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు.
సముద్ర దశలో సమన్వయంతో కూడిన నౌకాదళ కదలికలు, వైమానిక కార్యకలాపాలు, రాత్రివేళ సముద్రంలో ఇంధనం, ఇతర అవసరాల సరఫరా విన్యాసాలు చేపట్టారు. ప్రత్యేక దళాలు నౌకలను సందర్శించడం, ఎక్కడం, తనిఖీ చేయడం, స్వాధీనం చేసుకోవడం వంటి ‘విజిట్, బోర్డ్, సెర్చ్ అండ్ సీజర్’ (వీబీఎస్ఎస్) విన్యాసాలతోపాటు హెలికాప్టర్ల నుంచి తాళ్ల సహాయంతో దిగే ‘స్లిథరింగ్’ కార్యకలాపాలను ప్రదర్శించాయి. ఈ విన్యాసాలు ఇరు దేశాల దళాల మధ్య



కార్యాచరణ సమన్వయం, పరస్పర సహకార సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు దోహదపడ్డాయి.
భారత్--శ్రీలంక మధ్య బలమైన సముద్ర భాగస్వామ్యానికి ‘స్లైనెక్స్-26’ ప్రతీకగా నిలిచింది. సురక్షితమైన, స్థిరమైన హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని నిర్మించాలన్న ఇరు దేశాల ఉమ్మడి నిబద్ధతను ఈ విన్యాసం చాటిచెప్పింది. సముద్ర సహకారం, పరస్పర కార్యాచరణ సామర్థ్యం, సామర్థ్య నిర్మాణాన్ని పెంపొందించడం ద్వారా భారతదేశ ‘మహాసాగర్’ దార్శనికతకు, ‘నైబర్‌హుడ్ ఫస్ట్’ విధానానికి ఈ విన్యాసం మరింత బలం చేకూర్చింది.ఖ

# ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిశీలిస్తాం

# కేంద్ర సచివాలయ గ్రూప్--సి ఉద్యోగులకు కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హామీ

**12 ఏళ్లలో 23 వేలకుపైగా పదోన్నతులకు ఆమోదం**
**ఉద్యోగులకు అనుకూలమైన పని వాతావరణమే ప్రభుత్వ లక్ష్యం**

**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
కేంద్ర సచివాలయ గ్రూప్--సి ఉద్యోగులు ఎదుర్కొంటున్న న్యాయమైన సర్వీసు సమస్యలను తగిన సంస్థాగత విధానాల ద్వారా పరిశీలిస్తామని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హామీ ఇచ్చారు. ఉద్యోగుల పదోన్నతులు, కేడర్ సమీక్ష, కెరీర్ పురోగతికి సంబంధించిన అంశాలపై వారు అందించే సూచనలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.
కేంద్ర సచివాలయ గ్రూప్--సి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మంగళవారం డాక్టర్ జితేంద్ర సింగ్‌తో సమావేశమయ్యారు. ఉద్యోగులతో తరచూ సమావేశమవుతూ, వారి సమస్యలు--సూచనలను స్వయంగా తెలుసుకుంటున్నందుకు మంత్రికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కెరీర్ పురోగతి, కేడర్ సమీక్ష, ప్రస్తుత కేడర్ నిర్మాణం, పరిమిత శాఖాపరమైన పోటీ పరీక్ష (ఎల్‌డీసీఈ) తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ఉద్యోగులు ఉత్సాహంగా పనిచేస్తూ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తించేందుకు అనుకూలమైన పని వాతావరణాన్ని కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఉద్యోగులకు అనేక డిమాండ్లు ఉండవచ్చని, వాటిలో న్యాయమైన సమస్యలను సంబంధిత వ్యవస్థల ద్వారా



పరిశీలిస్తామని చెప్పారు. సర్వీసు, కేడర్‌కు సంబంధించిన సమస్యలపై ఉద్యోగులు అందించే సూచనలు ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమన్నారు.

**పదోన్నతులపై ప్రత్యేక దృష్టి**
కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం నిరంతరం చర్యలు చేపడుతోందని మంత్రి వెల్లడించారు. గత 12 సంవత్సరాల్లో 23 వేలకుపైగా పదోన్నతులకు మార్గం సుగమం చేసినట్లు తెలిపారు. సకాలంలో కెరీర్ పురోగతి కల్పించడం ద్వారా ఉద్యోగుల్లో ప్రేరణ పెరగడంతోపాటు పరిపాలనా వ్యవస్థ మరింత సమర్థంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.
కేంద్ర సచివాలయం పరిధిలోని 135 మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పనిచేస్తున్న 8 వేల మందికిపైగా గ్రూప్--సి ఉద్యోగులకు ఈ సంఘం ప్రాతినిధ్యం వహిస్తోంది. తమ సభ్యుల సర్వీసు నిబంధనలు, పదోన్నతి అవకాశాలు, కెరీర్ పురోగతికి సంబంధించిన సమస్యలను ప్రతినిధులు మంత్రికి వివరంగా తెలియజేశారు.
కేడర్ సమీక్ష, ప్రస్తుత కేడర్ నిర్మాణంలో మార్పులు, పదోన్నతి అవకాశాలను ప్రభావితం చేస్తున్న అంశాలను పరిశీలించాలని ఉద్యోగ సంఘం కోరింది. ఈ సూచనలను తగిన సంస్థాగత యంత్రాంగం ద్వారా పరిశీలిస్తామని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

ఉద్యోగులతో నిరంతర సంప్రదింపులు
ఉద్యోగులతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించడం వల్ల వారి వాస్తవ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కలుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరిస్తూనే, వారు ఉత్సాహంగా పనిచేసే వాతావరణాన్ని సృష్టించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.
కేంద్ర సచివాలయ సేవల్లో పదోన్నతుల నిలిచిపోవడాన్ని నివారించేందుకు ప్రభుత్వం ఇటీవల భారీ స్థాయిలో పదోన్నతుల ప్రక్రియ చేపట్టింది. 2022 జూన్ 30న ఒక్కరోజే 8 వేలకుపైగా పదోన్నతులు కల్పించగా, 2022 నుంచి 2024 మధ్య వివిధ గ్రేడుల్లో 16,200కుపైగా పదోన్నతి ఉత్తర్వులు జారీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

కేడర్ సమీక్షతోపాటు సర్వీసుకు సంబంధించిన వాస్తవ సమస్యలను ఉద్యోగ ప్రతినిధులు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని మంత్రి సూచించారు. నిర్మాణాత్మక చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. తమ సమస్యలను నేరుగా వివరించే అవకాశం కల్పించినందుకు ఉద్యోగ సంఘం ప్రతినిధులు డాక్టర్ జితేంద్ర సింగ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# దేశానికి, సమాజానికి ప్రయోజనం చేకూర్చినప్పుడే విద్యకు సార్థకత

# మహారాజా సయాజీరావు విశ్వవిద్యాలయం 75వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
గుజరాత్‌లోని వడోదరలో ఉన్న మహారాజా సయాజీరావు విశ్వవిద్యాలయం 75వ వార్షిక స్నాతకోత్సవానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గత 75 సంవత్సరాలుగా ఈ విశ్వవిద్యాలయం విభిన్న విజ్ఞాన రంగాలను సమన్వయం చేసుకుంటూ ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని ఆమె ప్రశంసించారు.
ప్రస్తుత ప్రపంచంలో ఏ సమస్యకూ ఒకే విద్యా విభాగం పరిధిలో పరిష్కారం లభించదని రాష్ట్రపతి పేర్కొన్నారు. సమాజం ఎదుర్కొంటున్న కీలక సవాళ్లను పరిష్కరించేందుకు బహుళ విద్యా విభాగాల సమన్వయంతో కూడిన దృక్పథం అవసరమని స్పష్టం చేశారు. శాస్త్రవేత్తలోని జిజ్ఞాస, కళాకారుడిలోని సున్నితత్వం, చరిత్రకారుడి దృక్పథం, ఆర్థికవేత్తలోని లోతైన అవగాహన, సామాజిక శాస్త్రవేత్తలోని సామాజిక చైతన్యం--- ఇవన్నీ సమ్మిళితం కావాలని తెలిపారు. ఈ దిశగా మహారాజా సయాజీరావు విశ్వవిద్యాలయం వంటి ఉన్నత విద్యాసంస్థలు నిరంతరం అప్రమత్తంగా, చైతన్యవంతంగా వ్యవహరించాలని సూచించారు.
పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ విద్య, జ్ఞానం వెనుక ఉన్న అసలైన లక్ష్యాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. దేశం, సమాజ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇస్తూ వృత్తి జీవితంలో ముందుకు సాగితే వ్యక్తిగత పురోగతితోపాటు అపారమైన ఆత్మసంతృప్తి కూడా లభిస్తుందని చెప్పారు.
దేశానికి, సమాజానికి ప్రయోజనం చేకూర్చినప్పుడే



విద్యకు నిజమైన సార్థకత లభిస్తుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఇంజినీర్లు ప్రజల జీవితాలను మెరుగుపరిచే సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. వైద్యులు తమ వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సేవగా భావించాలని, శాస్త్రవేత్తలు మానవాళి ప్రయోజనాల కోసం సమస్యలకు పరిష్కారాలను కనుగొనాలని కోరారు.
కళాకారులు, రచయితలు సమాజంలోని సున్నితత్వాన్ని, మానవీయ విలువలను మరింత సుసంపన్నం చేయాలని తెలిపారు. పారిశ్రామికవేత్తలు సంపద సృష్టించడంతోపాటు ఉపాధి, అవకాశాలను కల్పించాలని సూచించారు. ఉపాధ్యాయులు వారసత్వాన్ని గౌరవిస్తూ ప్రగతిని స్వీకరించే యువతరాన్ని తీర్చిదిద్దాలని చెప్పారు. ప్రజాజీవితంలో ఉన్నవారు తమ పదవిని అధికారానికి చిహ్నంగా కాకుండా బాధ్యతగా భావించాలని హితవు పలికారు.
2047 నాటికి ‘వికసిత భారత్’ నిర్మాణమనే జాతీయ లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడటం, శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని మానవ సంక్షేమానికి వినియోగించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ఈ లక్ష్యంలో భాగమని పేర్కొన్నారు.
మహిళలు, యువతలోని పూర్తి సామర్థ్యాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలని, ప్రతి పౌరుడూ గౌరవప్రదంగా జీవించే అవకాశాన్ని పొందే భారతదేశాన్ని నిర్మించాలని ఆకాంక్షించారు. ఈ లక్ష్యాలను సాధించడంలో విశ్వవిద్యాలయాలు, యువత కీలక పాత్ర పోషించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో ఎస్ ఐ ఆర్ విధానంపై చర్చించారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు, ఎన్ ఎం డి సి మాజీ ఉపాధ్యక్షులు మరియు బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ మర్రి శశిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న నోటీసులను సంబంధిత ఓటర్లకు వెంటనే అందజేయాలని సూచించారు. నోటీసులు అందజేసిన వారి నుండి త్వరితగతిన జవాబులు తీసుకోవాలని కోరారు. ఏ ఒక్క అర్హత కలిగిన ఓటును కూడా కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఒకవేళ అర్హత కలిగిన ఓటును తొలగిస్తే వారి తరపున పోరాడటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏ ఈ ఆర్ ఓ గాయత్రీ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమిలి ఆనంద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇ. దయానంద్, ఇతర నాయకులు ఆకుల మహేష్, క్రాంతి కుమార్, వి. దయానంద్ రావు, శ్రీమతి అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# లింగం చెరువు వద్ద బందోబస్తు ఏర్పాట్ల పరిశీలన

# అధికారులకు సూచనలు చేసిన కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి

**సూరారం, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
సూరారంలోని లింగం చెరువును కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటిరెడ్డి, ఐపీఎస్ మంగళవారం సందర్శించారు. చెరువు పరిసరాల్లో చేపట్టిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.
అనంతరం అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులతో ఏర్పాట్లపై సమీక్షించారు. ప్రజల భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



చెరువు పరిసరాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సమన్వయంతో విధులు



నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని సూరారం పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ వెల్లడించారు

# గణపవరంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వాముల మహా అన్నదానం

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జనసేన యువ నాయకులు చరణ్ తేజ

**సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
నాదెండ్ల మండలం గణపవరం గ్రామంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో శబరిమలై చిత్ర పూజ 41 రోజుల దీక్షను పురస్కరించుకుని మహా అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. నియోజకవర్గ జనసేన పార్టీ యువ నాయకులు చరణ్ తేజ ఈ పవిత్రమైన అన్నదానాన్ని స్వయంగా వడ్డించి లాంఛనంగా ప్రారంభించారు.
తొలిరోజు సుమారు 250 మంది దీక్షాపరులైన అయ్యప్ప స్వాములకు భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ గావించారు.



కఠిన నియమ నిష్ఠలతో 41 రోజుల పాటు దీక్షను ఆచరించే స్వాములకు సేవలందించడం ఎంతో పుణ్యప్రదమని, ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని చరణ్ తేజ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ‘స్వామియే శరణం అయ్యప్ప’ శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగగా.. దీక్షా కాలం ముగిసే వరకు ఈ అన్నదాన సేవలు నిరంతరాయంగా కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వీరితోపాటు కమిటీ సభ్యులు మండలనేని వెంకటేశ్వర స్వామి, మండలనేని శ్రీనివాసరావు స్వామి ,తులం పూర్ణచంద్రస్వామి , చక్రవరం శివన్నారాయణ స్వామి, మాదేని చంద్రమౌళి స్వామి, సిద్దు హనుమంతరావు స్వామి తదితరులు ఉన్నారు.

# మొరాయిస్తున్న మీ సేవ సర్వర్

**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
నగరం లోని మీ సేవ కేంద్రాల్లో సర్వర్ మొరాయిస్తోంది. ఉదయం నుంచి రాత్రివరకు ఇదే పరిస్థితి ఉంటుండడంతో వివిధ పనులపై వెళ్లిన పౌరులు, విద్యార్థులు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారు.సర్వర్ ఎప్పుడు పనిచేస్తుందో తెలియక గంటల తరబడి కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నారు. 2026–27 విద్యా సంవత్సరం ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరిన విద్యార్థులు ప్రభుత్వం అందించే స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవ కేంద్రాలకు ఇటీవల తరలివెళ్తున్నారు.కాగా, దరఖాస్తుకు చివరితేదీ ఈ నెల 25 వరకు మాత్రమే ఉండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను పట్టుకుని సెంటర్లకు పరుగులు తీస్తున్నారు. స్కాలర్షి?పనకు దరఖాస్తు చేయాలంటే ముందుగా మీ సేవ కేంద్రాల్లో బయోమెట్రిక్ పూర్తి చేసుకోవాలి. తర్వాత ఆన్‌లైన్ సెంటర్స్‌లో దరఖాస్తును అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. వారం రోజుల నుంచి మీ–సేవ కేంద్రాల్లో బయోమెట్రిక్ సర్వర్ అందుబాటులోకి రాకపోవడంతో చాలామందివిద్యార్థులుఇబ్బందులు పడుతున్నారు.ఉదయం నుంచి రాత్రి వరకు వేచిచూస్తున్నా.. సర్వర్ రాకపోవడంతో నిరుత్సాహంతో ఇంటికి వెళ్తున్నారు. దీనిపై మీ సేవ సిబ్బందిని అడిగితే తమకు ఏమీ తెలియదని, పైనుంచి వస్తేనే తాము చేస్తామని సమాధానం చెబుతున్నారని పలువురు విద్యార్థులు వాపోతున్నారు.

# తుపాను హెచ్చరికలు, భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**- ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి**
**-అవసరం ఉన్న చోట పునరావాస శిబిరాల నిర్వహణలో పాలుపంచుకోవాలి**
**-పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశం**



**అమరావతి, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
రాష్ట్రంలో తుపాను హెచ్చరికలు, భారీ వర్షాల నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఉత్తరాంధ్ర ప్రాంతంపై తుపాను ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరికలు ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. భారీ వర్షాల కారణంగా కల్వర్టులు దెబ్బతినడం, గ్రామీణ రహదారులు తెగిపోవడం, చెట్లు కూలిపోవడం వంటి పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని నిర్దేశం చేశారు. ఎక్కడైనా రోడ్లు దెబ్బతిన్న ప్రాంతాల్లో పునరుద్ధరణ కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. వరదల ప్రభావం అధికంగా ఉన్న ప్రాంతాల్లో అవసరమైన చోట నిర్వహించే పునరావాస కేంద్రాలలో పాలు పంచుకోవాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పునరావాస శిబిరాల్లో ఆహారం, రక్షిత తాగునీరు, మందులు, ఇతర మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.
వర్షాలు, వరదల కారణంగా పశువులు, ఇతర మూగజీవాలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాటికి అవసరమైన మేత, నీటి ఏర్పాట్లపై కూడా దృష్టి సారించాలని సూచించారు. విపత్తు పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు రెవెన్యూ, పోలీస్, విద్యుత్, వైద్య ఆరోగ్య, పశుసంవర్థక తదితర శాఖలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రివర్యులు పేర్కొన్నారు.

# జిల్లా కబడ్డీ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డాక్టర్ కుక్కడాల ఆంజనేయులు



**నల్లగొండ జిల్లా ఇన్‌చార్జ్: విశ్వనాథ్**
హాలియా: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో ఈ నెల 26 నుంచి 29 వరకు జరగనున్న సబ్ జూనియర్ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు హాజరుకానున్న నల్లగొండ జిల్లా బాలికల జట్టు శిక్షణ శిబిరాన్ని శ్రీ శ్లోకా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ కుక్కడాల ఆంజనేయులు బుధవారం ఉదయం సందర్శించారు.
ఈ సందర్భంగా శిక్షణ శిబిరంలో ఉన్న క్రీడాకారులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చి శిక్షణ పొందుతున్న క్రీడాకారులు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ క్రీడా నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు.
క్రీడాకారులు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని డాక్టర్ కుక్కడాల ఆంజనేయులు ఆకాంక్షించారు.
నల్లగొండ జిల్లా కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో శిక్షణ శిబిరాన్ని శ్రీ శ్లోకా పాఠశాలలో నిర్వహిస్తున్నందుకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.
పేద క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని డాక్టర్ కుక్కడాల ఆంజనేయులు తెలిపారు. అలాగే ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తమ విద్యాసంస్థల ద్వారా ఉచిత విద్య అందించేలా భవిష్యత్తులో కూడా కృషి చేస్తానని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోకా పాఠశాల ప్రిన్సిపాల్ సాదియా, కబడ్డీ కోచ్ ఎం.డి. అన్వర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అల్పపీడనం ప్రభావంతో భారీ వర్షాలు.. కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలి

**రెడ్ అలర్ట్ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ చేసిన జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలపై ప్రత్యేక దృష్టి సారించి ముందస్తు సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, వాగులు, చెరువులు, వరద ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అవసరమైన చోట ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో 24 గంటలూ అందుబాటులో ఉండే కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి ప్రజలకు తక్షణ సహాయం అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.
ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, వాగులు, చెరువులు, వరద ప్రవాహ ప్రాంతాల వైపు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు.

# వాటర్‌షెడ్ అభివృద్ధి, నిర్వహణపై ఉన్నతస్థాయి సమావేశం




**న్యూఢిల్లీ, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
దేశంలో వాటర్‌షెడ్ అభివృద్ధి, నిర్వహణ వ్యవస్థలను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో జాతీయ వర్షాధార ప్రాంతాల అథారిటీ (NRAA) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక కమిటీ సమావేశం న్యూఢిల్లీలోని చీహూజ కాంప్లెక్స్‌లో నిర్వహించారు. వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ పరిధిలోని NRAA, REWARD - - Rejuvenating Watersheds for Agricultural Resilience through Innovative Development కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.
NRAA ముఖ్య కార్యనిర్వహణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ICAR &J (NRM) డాక్టర్ ఏ.కె. నాయక్, భూ వనరుల శాఖ సంయుక్త కార్యదర్శి నితిన్ ఖడే, ఒడిశా డైరెక్టర్ డాక్టర్ సుబ్రత్ పాండా తదితరులు పాల్గొన్నారు. కర్ణాటక ఔణణ కమిషనర్ ఉపేంద్ర ప్రతాప్ సింగ్ ఆన్‌లైన్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.
ఒడిశా, కర్ణాటక రాష్ట్ర స్థాయి నోడల్ ఏజెన్సీల ప్రతినిధులు, ICAR సంస్థలు, వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, IITలు, స్వచ్ఛంద సంస్థలు, కన్సార్టియం భాగస్వాములు, =జుఔూ=ణ ప్రాజెక్టు బృందాలు సహా సుమారు 45 మంది సమావేశానికి హాజరయ్యారు.
ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ కుమార్ మాట్లాడుతూ, REWARD కార్యక్రమం ద్వారా సేకరించిన క్షేత్రస్థాయి డేటా ఆధారంగా రూపొందిస్తున్న జాతీయ సాంకేతిక మార్గదర్శకాల (NTG) ముసాయిదాలోని అంశాలను సమగ్రంగా ధృవీకరించాలని సూచించారు. ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలు వాటర్‌షెడ్ డేటాతో పాటు డెసిషన్ సపోర్ట్ సిస్టమ్ సమాచారాన్ని సంబంధిత భాగస్వాములతో పంచుకోవాలని కోరారు.
డాక్టర్ ఏ.కె. నాయక్ మాట్లాడుతూ, వాటర్‌షెడ్ ప్రణాళిక మరింత శాస్త్రీయంగా ఉండేందుకు ల్యాండ్ రిసోర్స్ ఇన్వెంటరీ (LRI), హైడ్రాలజీ అంశాలను సమన్వయం చేయడం అవసరమన్నారు. పరిశోధనల్లో అనుసరించిన పద్ధతులను జాతీయ సాంకేతిక మార్గదర్శకాల్లో స్పష్టంగా పొందుపరచడంతో పాటు సంబంధిత వెబ్ పోర్టళ్లను త్వరగా అభివృద్ధి చేయాలని సూచించారు.
భూ వనరుల శాఖ సంయుక్త కార్యదర్శి నితిన్ ఖడే మాట్లాడుతూ, ప్రాజెక్టుల అమలుకు ఎక్కువ సమయం కేటాయించేలా డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (DPR) తయారీ వ్యవధిని ఆరు నెలల నుంచి మూడు నెలలకు తగ్గించే అంశాన్ని పరిశీలించవచ్చని తెలిపారు. వివిధ శాఖలు, రంగాల మధ్య సమన్వయాన్ని కూడా మార్గదర్శకాల్లో భాగం చేయాలని సూచించారు.
సమావేశ ప్రారంభంలో డాక్టర్ సుసమా సుధిశ్రీ గత జాతీయ స్థాయి సాంకేతిక కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు నివేదికను సమర్పించారు. రెండో ముసాయిదా జాతీయ సాంకేతిక మార్గదర్శకాల్లో చేసిన మార్పులు, చేర్పులను వివరించారు.
ఒడిశా, కర్ణాటక రాష్ట్రాలు సేకరించిన సమాచారాన్ని NRAA, కన్సార్టియం భాగస్వాములకు అందించడం ద్వారా విశ్లేషణ, నివేదికల తయారీ, మార్గదర్శకాల ధృవీకరణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.
ప్రస్తుతం రూపొందిస్తున్న జాతీయ సాంకేతిక మార్గదర్శకాలు భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా చేపట్టే వాటర్‌షెడ్ అభివృద్ధి కార్యక్రమాలకు కీలకంగా మారనున్నాయి. ముఖ్యంగా వాటర్‌షెడ్ డెవలప్‌మెంట్ కంపోనెంట్ –– ప్రధాన మంత్రి కృషి సించాయి యోజన 3.0 కింద అమలు చేసే కార్యక్రమాలకు ఇవి ప్రధాన మార్గదర్శకాలుగా ఉపయోగపడనున్నాయి.

# దక్షిణ మధ్య రైల్వేలో తొలిసారిగా 'కవచ్ 4.0' ప్రారంభం

## రైల్వే భద్రతలో మరో కీలక మైలురాయి

**-మల్కాజిగిరి––కామారెడ్డి సెక్షన్‌లో 108 రూట్ కిలోమీటర్ల మేర అప్‌గ్రేడ్**
**-మరింత ఖచ్చితమైన లొకేషన్ గుర్తింపు.. మెరుగైన సిగ్నల్ సమాచారం**



**న్యూఢిల్లీ, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
రైల్వే భద్రతను మరింత పటిష్టం చేసే దిశగా భారతీయ రైల్వే మరో కీలక మైలురాయిని సాధించింది. దక్షిణ మధ్య రైల్వే (SCR)లో తొలిసారిగా 'కవచ్ వెర్షన్ 4.0' వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించింది. హైదరాబాద్ డివిజన్ పరిధిలోని మల్కాజిగిరి––కామారెడ్డి సెక్షన్‌లో 108 రూట్ కిలోమీటర్ల మేర ఇప్పటికే అమల్లో ఉన్న కవచ్ వెర్షన్ 3.2ను అధునాతన వెర్షన్ 4.0కు అప్‌గ్రేడ్ చేసింది.
భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లోని విభిన్న నిర్వహణ, సాంకేతిక అవసరాలకు అనుగుణంగా కవచ్ వెర్షన్ 4.0ను అభివృద్ధి చేసి, విస్తృతంగా పరీక్షించిన అనంతరం ప్రస్తుతం అమల్లోకి తీసుకొస్తున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఇది ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ATP) వ్యవస్థగా పనిచేస్తూ రైళ్ల రాకపోకల్లో భద్రతను మరింత పెంచనుంది.
కవచ్ 4.0లో అధునాతన భద్రతా ఫీచర్లు
కొత్త వెర్షన్‌లో రైలు ఉన్న ప్రదేశాన్ని మరింత ఖచ్చితంగాగుర్తించే సాంకేతికతను మెరుగుపరిచారు. పెద్ద రైల్వే యార్డుల్లో సిగ్నల్ సమాచారాన్ని స్పష్టంగా అందించే విధంగా వ్యవస్థను ఆధునీకరించారు. అలాగే స్టేషన్ నుంచి స్టేషన్‌కు ఆప్టికల్ ఫైబర్ కేబుల్ (OFC) ఇంటర్‌ఫేస్, ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ వ్యవస్థతో నేరుగా అనుసంధానం వంటి కీలక సాంకేతిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.
ఈ ఆధునిక ఫీచర్ల ద్వారా రైళ్ల కదలికలను మరింత సమర్థంగా పర్యవేక్షించడంతో పాటు సిగ్నల్ సంబంధిత సమాచారాన్ని వేగంగా, ఖచ్చితంగా అందించేందుకు వీలు కలుగుతుంది. తద్వారా రైల్వే ప్రయాణ భద్రత, వ్యవస్థ విశ్వసనీయత మరింత మెరుగుపడుతుందని అధికారులు పేర్కొన్నారు.
భారతీయ రైల్వేలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ ప్రమాదాల నివారణ, ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్న క్రమంలో కవచ్ 4.0 అమలు కీలక ముందడుగుగా నిలుస్తోంది.

# ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు

## -రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**హైదరాబాద్, ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
ప్రతి గ్రామానికి బీటీ రోడ్లు వేయనున్నామని, ప్రతి గ్రామం నుండి మండలానికి, మండలం నుండి జిల్లా కేంద్రానికి కనెక్టివిటీ పెంచేలా రోడ్లు వేయన్నున్నట్లు రాష్ట్ర ఆర్ అండ్ బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. సింగిల్ లేన్ నుండి డబుల్ రోడ్, ఫోర్ లేన్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు.
ఖైరతాబాద్ లోని విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ భవన్ లో ఎల్ నినో ఎఫెక్ట్ – సాగునీటి రంగం, వ్యవసాయం అంశంపై జరిగిన కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నల్లగొండ కు చెందిన ఇంజనీర్ గుర్రం కోటిరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన సేవలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా గుర్రం కోటిరెడ్డి మెమోరియల్ అవార్డు గ్రహీతలను సన్మానించి, అవార్డు లు అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, కోటిరెడ్డి లాగే ఆలోచించే వ్యక్తి రిటైర్డ్ ఇంజనీర్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి అని.. బ్రాహ్మణ వెల్లెంల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నీళ్లు చూస్తుంటే శ్యామ్ ప్రసాద్ గుర్తుకు వస్తారు. ఇంజనీర్ విభాగంలో ప్రముఖులైన వీరు నల్గొండ జిల్లాలో పుట్టడం చాలా సంతోషం అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్ట్ ల నిర్మాణంలో కృషి చేసిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య దగ్గర నుండి ఇంజనీర్లందర్నీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇంజనీర్లు లేనిదే దేశం లేదు. వ్యవసాయం రంగంలో ఇంజనీర్ల పాత్ర చాలా కీలకమైనదన్నారు. కరోనా లాగే నేడు ఎల్నినో కరువు పరిస్థితి ఈరోజు రాష్ట్రంలో వచ్చిందని చెప్పారు. ఎల్ నినో వల్ల వర్షాలు లేక, రైతుల పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని, కరువును ఎదుర్కునేందుకు ప్రభుత్వానికి మీరందరూ సూచనలివ్వాలన్నారు.
ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుగా తాగునీటికి ప్రాధాన్యత ఇస్తుందని, ఎస్ఎల్బీసీ సొరంగం ప్రాజెక్ట్ పట్టుబట్టి నాడు వైస్సార్ హయంలో సాధించాను అని తెలిపారు.
ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేయడానికి చేస్తున్న ప్రయత్నాల్లో ఇంజనీర్ల పాత్ర కీలకమైనదన్నారు. సీ.ఈ గా శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం పూర్తయితే ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం, గ్రావిటీ పైన రెండు పంటలకు నీళ్లు ఇవ్వవచ్చని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం పూర్తి అయితే నా జన్మధన్యం అవుతుందని మంత్రి తెలిపారు. ఆర్ అండ్ బీ శాఖ ద్వారా, సీతక్క పంచాయతీ రాజ్ శాఖ ద్వారా మొదటి ఫేజ్ లో 20వేల కోట్లతో హామ్ రోడ్లు నిర్మిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సైంటిస్ట్ మురళి, చైర్మన్ ప్రొఫెసర్ రమణ నాయక్, సెక్రటరీలు వెంకటేశం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ నంది అవార్డుల మహోత్సవం పై క్లారిటీ ఇచ్చిన ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భరత్ భూషణ్







**ట్రినెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
ఆంధ్రప్రదేశ్ నంది అవార్డులకు సంబంధించిన కీలక ప్రకటనను ఆంధ్రప్రదేశ్ ఎఫ్డిసి చైర్మన్ భారత భూషణ్ గారు, ఆంధ్రప్రదేశ్ ఎఫ్డిసి ఎండి విశ్వనాథన్ గారు నేడు ప్రకటించడం జరిగింది. గత కొద్ది సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆగిపోయిన నంది అవార్డుల కార్యక్రమానికి సంబంధించిన కొన్ని విషయాలను మీడియా వేదికగా ప్రకటించారు.
ఈ సందర్భంగా ఏపీ ఎఫ్డిసి చైర్మన్ భారత భూషణ్ గారు మాట్లాడుతూ... "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ హృదయపూర్వక నమస్కారం. ఎంతో కాలం నుండి తెలుగు సినీ, టీవీ, నాటక రంగాలు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్న ఇన్ని సంవత్సరాల నంది అవార్డులు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో అలాగే నందమూరి బాలకృష్ణ గారి ప్రత్యేక చొరవతో నంది అవార్డులు అందచేయనున్నారు. గతంలో ప్రకటించినట్లు 2012 నుండి 2016 వరకు ప్రకటించిన అవార్డులకు బహుమతి ప్రధానం ఉంటుంది. 2017 నుండి 2024 వరకు ఒక్కొక సంవత్సరానికి 4 అవార్డు లెక్కన అందచేయడం ఉంటుంది. 2025 అవార్డులు తాజాగా చూసి అందచేయనున్నారు. అలాగే గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎన్టీఆర్ అవార్డులు, రివార్డులు కూడా డిసెంబర్ 25 నాటికి ఇవ్వనున్నారు. టివి, నాటక రంగానికి కూడా ఇదే తరహాలో ఇవ్వనున్నారు. ఈరోజు దీనికి సంబంధించిన నోటిఫికేషన్ అన్ని రంగాలకు విడుదల చేసి అక్టోబర్ 12 నాటికి అన్ని అప్లికేషన్స్ వచ్చాక అక్టోబర్ 2వ వారంలో జ్యూరీ, కమిటీ వెల్లడిస్తాము. గత 3 నెలలుగా దీనికి సంబంధించిన వర్క్ చేస్తూ వచ్చాము. ఈ సమయంలో తెలుగు సినిమాలకు ప్రాముఖ్యత ఇస్తున్నాము. సింగిల్ విండో విధానం కూడా రానున్న 20 నుండి 30 రోజులలో అనౌన్స్ చేస్తాము" అన్నారు.
ఏపీ ఎఫ్డిసి ఎండి విశ్వనాథన్ గారు మాట్లాడుతూ... "దీనికి సంబంధించి అవార్డుల లెక్కలు ఉన్నాయి. ప్రతి అవార్డు సంబంధించిన వివరాలు వివరంగా తగిన వెబ్సైట్లో ఉంటాయి. 2012 నుండి 2016 వరకు అవార్డ్స్ ప్రకటించినప్పటికీ ఆ అవార్డులను అందజేయలేదు. ఫిలింలో సుమారు 288 అవార్డులు, 51 జ్యూరీ అవార్డులు అలాగే టీవీ రంగంలో 330 అవార్డులు, 54 జ్యూరీ అవార్డులు ఉన్నాయి. పాత అవార్డులు ఇచ్చి, 2017–2024 అవార్డులు ప్రకటించలేదు. కాబట్టి ఒకొక సంవత్సరానికి 4 అవార్డులను ఇవ్వనున్నాము. ఫస్ట్ బెస్ట్, సెకండ్ బెస్ట్ అలాగే రెండు జ్యూరీ అవార్డులను ఇవ్వనున్నాను. ఆ తర్వాత సంవత్సరం నుండి పూర్తిస్థాయిలో అవార్డులను అందజేస్తాము. 2011 తర్వాత నంది అవార్డులను ఇప్పుడే ప్రారంభిస్తున్నాను. ఎంతో ప్రెస్టేజ్ గల ఈవెంట్ తెలుగు ప్రజలకు మర్చిపోవాలని ఒక అనుభవం. ప్రభుత్వం ఈ కార్యక్రమం చేసేందుకు సిద్ధమైంది. భరత్ భూషణ్ గారు చైర్మన్ గా, తోటి మెంబర్ల సహకారంతో అలాగే చంద్రబాబు నాయుడు గారు, పవన్ కళ్యాణ్ గారు, కందుల దుర్గేష్ గారు, నందమూరి బాలకృష్ణ గారు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మంచి విజయం సాధించబోతుంది. ఈ కార్యక్రమాన్ని అమరావతి ప్రాంతంలో అలాగే టీవీ అవార్డులను తిరుపతిలో చేయనున్నారు" అన్నారు.

## ‘ఆత్మనిర్భర్ భారత్’కు భారీ ప్రోత్సాహం

## భారత వైమానిక దళానికి 160 శాటిలైట్ స్మార్ట్ యాంటీ ఎయిర్‌ఫీల్డ్ ఆయుధాలు

**-బీడీఎల్‌తో రూ.810.79 కోట్ల ఒప్పందం కుదుర్చుకున్న రక్షణ మంత్రిత్వ శాఖ**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
భారత వైమానిక దళం కోసం 160 శాటిలైట్ స్మార్ట్ యాంటీ ఎయిర్‌ఫీల్డ్ వెపన్స్---‘శాట్-సా’ (రాూబ-ూారూరాఔ)తోపాటు సంబంధిత పరికరాలను కొనుగోలు చేసేందుకు భారత్ డైనమిక్స్ లిమిటెడ్---బీడీఎల్‌తో రక్షణ మంత్రిత్వ శాఖ రూ.810.79 కోట్ల విలువైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.
‘బై ఇండియన్---స్వదేశీ రూపకల్పన, అభివృద్ధి, తయారీ’ విభాగం కింద ఈ ఆయుధాలను సమకూర్చుకోనున్నారు. రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ సమక్షంలో 2026 సెప్టెంబర్ 23న న్యూఢిల్లీలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగాయి.
శాట్-సా అనేది గగనతలం నుంచి భూమిపై ఉన్న లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించగల గ్లైడ్ బాంబు. దీనిని జాగ్వార్, హాక్, సుఖోయ్-30 ఎంకేఐ వంటి యుద్ధ విమానాల నుంచి ప్రయోగించవచ్చు. శత్రు గగనతల రక్షణ పరిధిలోకి వెళ్లకుండానే సుదూరం నుంచి వారి వైమానిక స్థావరాలను ధ్వంసం చేసే సామర్థ్యం దీనికి ఉంది.
రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ---డీఆర్‌డీవో ఈ అధునాతన ఆయుధ వ్యవస్థను స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించి అభివృద్ధి చేసింది. ఇందులో 60 శాతం స్వదేశీ పరికరాలు, సాంకేతికతను వినియోగించనున్నారు. ఇనర్షియల్ మెజర్‌మెంట్ యూనిట్, లాంగ్ ఇంపాక్ట్ డిలే ఫ్యూజ్, ట్విన్ స్టోర్ క్యారియర్ వంటి కీలక ఉపవ్యవస్థలను కూడా దేశీయంగానే తయారు చేయనున్నారు. దీంతో రక్షణ రంగంలో స్వావలంబన మరింత బలోపేతం కానుంది.
ఈ ఆయుధాల సరఫరా 2027--28 నుంచి 2028--29 మధ్య జరగనుంది. శాట్-సా ఆయుధాలు భారత వైమానిక దళంలో చేరితే ప్రతికూల పరిస్థితుల్లోనూ నిరాటంకంగా కార్యకలాపాలు నిర్వహించే సామర్థ్యం పెరుగుతుంది. దేశ రక్షణ సన్నద్ధత మరింత పటిష్ఠమవుతుందని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## చమ్స్ ఎలెవన్‌పై హీరాధి సీసీ ఘన విజయం

## రిషి రాథోడ్ అజేయ శతకం, శివ ఆదిత్య దాస్‌గుప్తా అజేయ అర్ధశతకం, 10 వికెట్ల తేడాతో గెలుపు



Rishi Rathod 64* (77b, 6X4μs)



Siva Aditya Das Gupta 101* (88b 15X4μs)

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ‘సి’ డివిజన్ వన్డే లీగ్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా చమ్స్ ఎలెవన్ క్రికెట్ క్లబ్, హీరాధి క్రికెట్ క్లబ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హీరాధి సీసీ 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రిషి రాథోడ్ రామావత్ అజేయ శతకంతో పాటు బౌలింగ్‌లోనూ రాణించగా, శివ ఆదిత్య దాస్‌గుప్తా అజేయ అర్ధశతకంతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.
టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌కు దిగిన చమ్స్ ఎలెవన్ సీసీ 44.5 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. హీరాధి సీసీ బౌలర్లలో రిషి రాథోడ్ రామావత్ 8 ఓవర్లలో 43 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టారు. సుహృత్ చౌధరి 8 ఓవర్లలో 45 పరుగులిచ్చి 2 వికెట్లు సాధించగా, మహమ్మద్ ఇంతియాజ్ 5 ఓవర్లలో కేవలం 3 పరుగులిచ్చి 2 వికెట్లు తీశారు. 203 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన హీరాధి సీసీ ఒక్క వికెట్ కూడా కోల్పోకుండా కేవలం 27 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. రిషి రాథోడ్ రామావత్ 88 బంతుల్లో 15 ఫోర్ల సహాయంతో అజేయంగా 101 పరుగులు చేయగా, శివ ఆదిత్య దాస్‌గుప్తా 77 బంతుల్లో 6 ఫోర్లతో అజేయంగా 64 పరుగులు సాధించారు.
జట్టు సమష్టి కృషితో అద్భుత విజయాన్ని అందుకున్న క్రీడాకారులందరినీ హీరాధి క్రికెట్ క్లబ్ కార్యదర్శి మహేందర్ గౌడ్ అభినందించారు.

## రిమ్స్ లో నవజాత శిశువుల మృతి.. సమగ్ర విచారణ జరపాలి

**-తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, న్యాయవాది దుంద్ర కుమారస్వామి బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం.. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
ఆదిలాబాద్ రిమ్స్ లోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్సీయూ) లో సెప్టెంబర్ 21న చోటుచేసుకున్న అగ్ని, పొగ ఘటనలో ముగ్గురు నవజాత శిశువులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు, న్యాయవాది దుంద్ర కుమారస్వామి పేర్కొన్నారు. పలువురు శిశువులు అస్వస్థతకు గురై ఇతర ఆసుపత్రులకు తరలించాల్సి రావడం ఆందోళనకరమన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యవసర భద్రతా ప్రమాణాలు, విద్యుత్ వ్యవస్థ, ఏసీ నిర్వహణ, అగ్నిమాపక సదుపాయాలు, అత్యవసర తరలింపు ఏర్పాట్లపై ఈ ఘటన తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోందన్నారు. ఘటనపై మానవ హక్కుల కోణంలో నిష్పక్షపాత, సమగ్ర విచారణ జరిపి బాధ్యత ఎవరిదో నిర్ధారించాలని, బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం, అవసరమైన వైద్య సహాయం, మానసిక అండతో పాటు మృతి చెందిన శిశువుల కుటుంబాలకు తగిన పరిహారం అందించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.
ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా భద్రతా ఆడిట్ చేపట్టాలని,
రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని దుంద్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. అన్ని ఎస్ఎన్సీయూలు ,
ఐసీయూ లు ఇతర అత్యవసర విభాగాల్లో విద్యుత్ వ్యవస్థలు, ఏసీ పరికరాలు, ఫైర్ సేఫ్టీ, ఎమర్జెన్సీ ఎగ్జిట్లు, అలారాలు, బ్యాకప్ విద్యుత్, అత్యవసర తరలింపు ప్రణాళికలపై ప్రత్యేక భద్రతా ఆడిట్ నిర్వహించి లోపాలను వెంటనే సరిచేయాలని కోరారు. ఈ ఘటనలో ప్రాథమికంగా నిర్లక్ష్యం వహించినట్లు తేలిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విచారణను ప్రభావితం చేయకుండా సంబంధిత బాధ్యులైన అధికారులను, ముఖ్యంగా రిమ్స్ డైరెక్టర్/సూపరింటెండెంట్‌ను విచారణ పూర్తయ్యే వరకు వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నవజాత శిశువుల ప్రాణాలకు సంబంధించిన ఈ ఘటనలో బాధ్యతను తేల్చి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయడం ప్రభుత్వ తక్షణ బాధ్యత అని పేర్కొన్నారు.

## మహిళల స్కీట్ టీమ్‌కు కాంస్యం

**పరినాజ్ ధలివాల్, మహేశ్వరి చౌహాన్, రైజా ధిల్లాన్‌లకు ప్రధాని అభినందనలు**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
మహిళల స్కీట్ టీమ్ విభాగంలో కాంస్య పతకం సాధించిన పరినాజ్ ధలివాల్, మహేశ్వరి చౌహాన్, రైజా ధిల్లాన్‌లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందించారు.
వారి ఏకాగ్రత, కచ్చితత్వం, సమష్టికృషిభారత క్రీడారంగానికి మరో గర్వకారణమైన క్షణాన్ని అందించాయనిప్రధానిపేర్కొన్నారు. రాబోయే పోటీల్లోనూ వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.




## జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవంలో బెస్ట్ పాపులర్ ఫిల్మ్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్ అవార్డులని అందుకున్న ‘కల్కి 2898 ఏడీ

**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
72వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఇండియన్ స్క్రీన్స్ పై బిగ్గెస్ట్ హిట్‌గా చరిత్ర సృష్టించిన ‘కల్కి 2898 ఏడీ’ చిత్రానికి రెండు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డులు లభించాయి. వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై తెరకెక్కిన ‘కల్కి 2898 ఏడీ’ చిత్రానికి బెస్ట్ పాపులర్ ఫిల్మ్ ప్రొవైడింగ్ హోల్‌సమ్ ఎంటర్‌టైన్‌మెంట్ అవార్డు దక్కింది. అలాగే సినిమాకు అద్భుతమైన ప్రపంచాన్ని సృష్టించడంలో కీలక పాత్ర పోషించిన ప్రొడక్షన్ డిజైనర్ నితిన్ జిహానికి బెస్ట్ ప్రొడక్షన్ డిజైనర్ అవార్డు లభించింది.
చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్, నిర్మాతలు అశ్వినీదత్, స్వప్నదత్ అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొని అవార్డులు అందుకున్నారు.
భారీ కాన్వాస్‌పై, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందిన ‘కల్కి 2898 ఏడీ’కి జాతీయ స్థాయిలో ఈ గుర్తింపు దక్కడం వైజయంతీ మూవీస్‌కు మరో ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది.



దర్శకుడు నాగ్ అశ్విన్ తన యూనిక్ విజన్‌తో క్రియేట్ చేసిన ఫ్యూచరిస్టిక్ ప్రపంచం, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, సాంకేతిక నైపుణ్యం, నటీనటుల ప్రతిభకు ఈ అవార్డులు గుర్తింపుగా నిలిచాయి.
దశాబ్దాలుగా భారతీయ సినీ రంగంలో వైజయంతీ మూవీస్ తనదైన ముద్ర వేస్తూ వస్తోంది. ప్రతిష్ఠాత్మక చిత్రాలను నిర్మిస్తూ, కొత్త కథలను అద్భుతంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంలో సంస్థ ఎప్పుడూ ముందుంటోంది. ఈ క్రమంలో ‘కల్కి 2898 ఏడీ’కి రెండు జాతీయ అవార్డులు రావడం సంస్థ ప్రయాణంలో మరో గర్వకారణమైన అధ్యాయంగా నిలిచింది.
72వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేదికపై ‘కల్కి 2898 ఏడీ’ టీమ్ అవార్డులు అందుకున్న ఈ ప్రత్యేకమైన క్షణాలు సినీ అభిమానులకు కూడా మెమరబుల్ గా నిలిచాయి.

## వరల్డ్‌స్కిల్స్ షాంఘై--2026 పోటీలు ప్రారంభం

## 63 నైపుణ్య విభాగాల్లో భారత్ తరపున 70 మంది యువ ప్రతిభావంతుల పోటీ

**ప్రపంచ వేదికపై భారత్ నుంచి అతిపెద్ద నైపుణ్య బృందం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
వరల్డ్‌స్కిల్స్ షాంఘై--2026 పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. భారత్ నుంచి ఇప్పటివరకు ఎన్నడూ లేనంతగా 70 మంది యువ ప్రతిభావంతులతో కూడిన అతిపెద్ద బృందం 63 నైపుణ్య విభాగాల్లో పోటీపడుతోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ అంతర్జాతీయ పోటీల ప్రారంభ వేడుక మంగళవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వివిధ దేశాల బృందాలతో కలిసి నిర్వహించిన ‘పరేడ్ ఆఫ్ నేషన్స్’లో టీమ్ ఇండియా పాల్గొంది.
షాంఘై వరల్డ్ ఎక్స్‌పో కల్చరల్ సెంటర్‌లో నిర్వహించిన ప్రారంభ వేడుకకు 65కుపైగా దేశాలు, ప్రాంతాలకు చెందిన సుమారు 1,400 మంది పోటీదారులు హాజరయ్యారు. జాతీయ పతాకాన్ని చేతబూని, టీమ్ ఇండియా రంగులతో కూడిన దుస్తులు ధరించిన భారత బృందం ప్రేక్షకుల హర్షధ్వానాల మధ్య వేదికపై కవాతు చేసింది. దీంతో 48వ వరల్డ్‌స్కిల్స్ పోటీలకు అధికారికంగా శ్రీకారం చుట్టారు.
ఈ పోటీలను అభినందిస్తూ చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పంపిన సందేశాన్ని ప్రారంభ కార్యక్రమంలో చదివి వినిపించారు. చైనా ప్రధాని లీ చియాంగ్ వేడుకకు హాజరై పోటీలను అధికారికంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.
భారత ప్రతినిధి బృందం తరపున వరల్డ్‌స్కిల్స్ ఇండియా అధికారిక ప్రతినిధి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ సీనియర్ ఆర్థిక సలహాదారు మనీషా సెన్షర్మ, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ డైరెక్టర్ జనరల్, నేషనల్ స్కిల్ ఆర్గనైజేషన్ సీఈఓ దిలీప్ కుమార్ ప్రారంభ వేడుకలో పాల్గొన్నారు. పోటీదారులు, నిపుణులు, మార్గదర్శకులతో కలిసి వారు టీమ్ ఇండియాకు మద్దతుగా నిలిచారు.
నెలల తరబడి సాంకేతిక శిక్షణ, ప్రాక్టికల్ పరీక్షలు,



అనుకరణ పోటీలు, పరిశ్రమ భాగస్వాములు, నిపుణుల పర్యవేక్షణ అనంతరం భారత పోటీదారులు షాంఘై చేరుకున్నారని దిలీప్ కుమార్ తెలిపారు. మొత్తం 70 మంది పోటీదారుల్లో 14 మంది పారిశ్రామిక శిక్షణ సంస్థలు---ఐటీఐలకు చెందినవారని వెల్లడించారు. నాలుగు రోజులపాటు జరిగే పోటీల్లో కచ్చితత్వం, సంయమనం, స్థిరమైన ప్రతిభను ప్రదర్శించడంపైనే దృష్టి పెట్టినట్లు చెప్పారు.
ప్రారంభ వేడుకలో టీమ్ ఇండియా కవాతును చూడటం ఎంతో గర్వకారణంగా నిలిచిందని మనీషా సెన్షర్మ పేర్కొన్నారు. భారతదేశంలోని నైపుణ్య శిక్షణ వ్యవస్థ నుంచి వెలుగులోకి వస్తున్న ప్రతిభకు 70 మంది పోటీదారులు ప్రతినిధులుగా నిలుస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోని అత్యుత్తమ ప్రతిభావంతులతో తమ సామర్థ్యాన్ని పోల్చుకోవడంతోపాటు అంతర్జాతీయ సహచరుల నుంచి నేర్చుకునే అవకాశమూ వారికి లభిస్తుందని చెప్పారు.
తొలిసారిగా 11 కొత్త విభాగాల్లో భారత్
ఈసారి టీమ్ ఇండియా ప్రాతినిధ్యం సంఖ్యాపరంగానే కాకుండా పోటీ విభాగాల పరంగానూ గణనీయంగా విస్తరించింది. భారత్ తొలిసారిగా కింది 11 కొత్త నైపుణ్య విభాగాల్లో పోటీపడుతోంది:
డెంటల్ ప్రోస్థెటిక్స్
డిజిటల్ ఇంటరాక్టివ్ మీడియా డిజైన్
ఇంటెలిజెంట్ సెక్యూరిటీ టెక్నాలజీ
ల్యాండ్‌స్కేప్ గార్డెనింగ్
ఆప్టోఎలక్ట్రానిక్ టెక్నాలజీ
రిటైల్ సేల్స్
మానవరహిత వైమానిక వ్యవస్థలు
ఇండస్ట్రియల్ మెకానిక్స్
సాఫ్ట్‌వేర్ టెస్టింగ్
హెవీ వెహికల్ టెక్నాలజీ
ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్
భారత పోటీదారులు కఠినమైన ఎంపిక ప్రక్రియను అధిగమించి, నెలలపాటు ప్రత్యేక శిక్షణ, నిరంతర సాధన, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సన్నద్ధతను పూర్తి చేసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు, సెక్టార్ స్కిల్ కౌన్సిళ్లు, శిక్షణ సంస్థలు, పరిశ్రమ భాగస్వాములు, నిపుణులు, మార్గదర్శకులు వారికి సహకారం అందించారు.
వరల్డ్‌స్కిల్స్ ఇంటర్నేషనల్ ప్రతి రెండేళ్లకోసారి నిర్వహించే ఈ పోటీ ప్రపంచంలోనే అతిపెద్ద వృత్తివిద్య, శిక్షణ, నైపుణ్య ప్రతిభా వేదికగా గుర్తింపు పొందింది. సాంకేతిక నైపుణ్యం, కచ్చితత్వం, సృజనాత్మకత, పనితనం, ఆవిష్కరణ సామర్థ్యాలను ప్రదర్శించడంతోపాటు ప్రపంచ ప్రమాణాలతో తమ ప్రతిభను పోల్చుకునే అవకాశాన్ని యువ నిపుణులకు కల్పిస్తుంది.
షాంఘైలోని నేషనల్ ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమయ్యాయి. సెప్టెంబర్ 26 వరకు పోటీలు కొనసాగనుండగా, 27న ముగింపు వేడుక నిర్వహించనున్నారు. వరల్డ్‌స్కిల్స్ ఎక్స్‌పో, వరల్డ్‌స్కిల్స్ కాన్ఫరెన్స్‌లను కూడా ఇందులో భాగంగా నిర్వహిస్తున్నారు.
వరల్డ్‌స్కిల్స్ లియోన్--2024లో భారత్ నాలుగు కాంస్య పతకాలు, 12 ‘మెడలియన్స్ ఫర్ ఎక్సలెన్స్’ సాధించింది. ఆ విజయాన్ని కొనసాగిస్తూ షాంఘై పోటీల్లోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరచాలని టీమ్ ఇండియా లక్ష్యంగా పెట్టుకుంది. భారత యువతలోని నైపుణ్యం, క్రమశిక్షణ, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు కీలక వేదికగా నిలవనున్నాయి.

## హెచ్‌డీఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీల్లో జీహెచ్‌ఎస్ జామియా ఉస్మానియా విద్యార్థుల సత్తా

## మూడు విభాగాల్లో ద్వితీయ స్థానం.. మరో విభాగంలో తృతీయ స్థానం






**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
ముషీరాబాద్ ఎస్‌జీఎఫ్ మండలం ఆధ్వర్యంలో అండర్--14, అండర్--17 బాలబాలికల హెచ్‌డీఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో పోటీలు విజయవంతంగా ముగిశాయి. రామ్‌నగర్‌లోని సెయింట్ పయస్--10 ఉన్నత పాఠశాలలో సెప్టెంబర్ 21 నుంచి 23 వరకు మూడు రోజులపాటు ఈ పోటీలను నిర్వహించారు.
ఈ క్రీడా పోటీల్లో 32 పాఠశాలలకు చెందిన 1,100 మందికిపైగా విద్యార్థులు వివిధ విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో పోటీల్లో జీహెచ్‌ఎస్ జామియా ఉస్మానియా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు స్థానాలను కైవసం చేసుకున్నారు.
అండర్--14 బాలికల ఖోఖో, అండర్--17 బాలికల కబడ్డీ, అండర్--17 బాలుర కబడ్డీ విభాగాల్లో ద్వితీయ స్థానాలను సాధించారు. అండర్--14 బాలుర కబడ్డీ విభాగంలో తృతీయ స్థానాన్ని దక్కించుకున్నారు.
అండర్--17 బాలికల ఖోఖో, అండర్--14 బాలికల కబడ్డీ, అండర్--14 బాలుర ఖోఖో, అండర్--17 బాలుర ఖోఖో విభాగాల్లో నాలుగో స్థానంలో నిలిచారు. పోటీల ఆద్యంతం విద్యార్థులు జట్టు సమన్వయం, క్రమశిక్షణ, పట్టుదలతోపాటు అత్యుత్తమ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించారు.
విద్యార్థుల అంకితభావం, ప్రతిభను పాఠశాల యాజమాన్యం అభినందించింది. కోచ్, ఫిజికల్ డైరెక్టర్ ఎం. శ్రీలత, కోచ్, ఫిజికల్ డైరెక్టర్ వి. మానవ్ దాస్ మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతో విద్యార్థులు ఈ విజయాలు సాధించారు.




యువ క్రీడాకారులు తమ ప్రతిభ, పోటీతత్వం, క్రీడలపై నిబద్ధతను చాటుకునేందుకు ఈ టోర్నమెంట్ విలువైన వేదికగా నిలిచింది. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## ఏఎన్నార్ జయంతి సందర్భంగా సినీ సంగీత విభావరి
## అలనాటి మధుర గీతాలతో అలరించిన గాయనీ గాయకులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు జయంతిని పురస్కరించుకుని వీకే మ్యూజిక్ మీడియా ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక 'సినీ సంగీత విభావరి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

చిక్కడపల్లిలోని కళా దీక్షితులు కళావేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు విజయకుమార్ పాసం తన మధుర గానంతో ప్రేక్షకులను విశేషంగా అలరించారు. ఏఎన్నార్ నటించిన పలు విజయవంతమైన చిత్రాల్లోని సూపర్‌హిట్ పాటలను గాయనీ గాయకులు ఆలపించి సంగీతాభిమానులను ఆనాటి మధుర జ్ఞాపకాలలోకి తీసుకెళ్లారు.




ఈ సంగీత విభావరిలో దేవ సహాయము, శ్రీనివాస్, డాక్టర్ స్వర్ణ ఎం., సరోజినీ దేవి, లక్ష్మీ ప్రియ తదితర గాయనీ గాయకులు పాల్గొని తమ గాన ప్రతిభను ప్రదర్శించారు. వారు ఆలపించిన మధురమైన సినీ గీతాలకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది.

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు అక్కినేని నాగేశ్వరరావు అందించిన అమూల్యమైన సేవలను ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు. తన సహజ నటన, విలక్షణమైన పాత్రలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానటుడు ఏఎన్నార్ అని కొనియాడారు.

అలనాటి సినీ సంగీత వైభవాన్ని నేటి తరానికి పరిచయం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆద్యంతం సంగీతాభిమానులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో కళాకారులు, సంగీత ప్రియులు, ఏఎన్నార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గురజాడ అప్పారావు జయంతి వేడుకలు ఘనంగా
## త్యాగరాయ గానసభలో 'ఎందరో మహానుభావులు -- మధుర స్మృతులు' కార్యక్రమం

**గురజాడ సాహిత్య సేవలను స్మరించిన ప్రముఖులు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 23:**
తెలుగు సాహిత్యానికి, సామాజిక సంస్కరణలకు విశిష్ట సేవలందించిన మహాకవి గురజాడ అప్పారావు జయంతి వేడుకలు బుధవారం హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో, 'ఎందరో మహానుభావులు మధుర స్మృతులు' కార్యక్రమంలో భాగంగా గానసభలోని కళా సుబ్బారావు కళావేదికపై ఈ కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డా. ఏనుగు నరసింహారెడ్డి, ఐఏఎస్ హాజరయ్యారు. సభకు శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళా వి.ఎస్. జనార్దన్ మూర్తి అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథులుగా కవి, సాహితీవేత్త శ్రీమతి శైలజామిత్ర, బృందావనం సంస్థ అధ్యక్షులు వై. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.







ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు, సామాజిక చైతన్యానికి చేసిన కృషి, అభ్యుదయ భావజాలం గురించి వక్తలు వివరించారు. సమాజంలోని మూఢనమ్మకాలు, అసమానతలు, సామాజిక దురాచారాలను తన రచనల ద్వారా ప్రశ్నించిన గురజాడ అప్పారావు తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.

'దేశమంటే మట్టికాదోయ్... దేశమంటే మనుషులోయ్' అనే గురజాడ సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తోందని వక్తలు తెలిపారు. ఆయన రచనలు ప్రజల్లో సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం, సమానత్వ భావనలను పెంపొందించాయని గుర్తుచేశారు. ముఖ్యంగా కన్యాశుల్కం వంటి రచనల ద్వారా సమాజంలోని సమస్యలను స్పష్టంగా ప్రతిబింబించి సంస్కరణల అవసరాన్ని చాటిచెప్పారని పేర్కొన్నారు.

గురజాడ సాహిత్య సంపదను భావితరాలకు పరిచయం చేయడంతో పాటు, ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రముఖులు పిలుపునిచ్చారు. శ్రీ



త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం సాహితీ అభిమానులు, కళాకారులు, ప్రముఖుల సమక్షంలో విజయవంతంగా ముగిసింది.

## చిక్కడపల్లిలో అలరించిన తెలుగు--హిందీ సినీ సంగీత విభావరి
## వేదం కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 'సీజన్--15'




**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
వేదం కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో తెలుగు--హిందీ సినీ సంగీత విభావరి 'సీజన్--15' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళావేదికలో సాయంత్రం 4.30 నుంచి రాత్రి 9 గంటల వరకు కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది.సంస్థ నిర్వాహకుడు, గాయకుడు ఆనంద్ నేతృత్వంలో జరిగిన ఈ సంగీత విభావరిలో గాయని రేణుకా రమేష్ (మధుర గాన మయూఖ), గాయని, వ్యాఖ్యాత ప్రశాంతి, గాయకుడు రుద్రారెడ్డి పాల్గొన్నారు. తెలుగు, హిందీ చిత్రాల్లోని పలు మధుర గీతాలను తమదైన శైలిలో ఆలపించి ప్రేక్షకులను విశేషంగా అలరించారు.

కార్యక్రమానికి సత్యసంగీత్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు ఓంకార్ రాజు, శైలజ ఓంకార్, అంజనీ కుమారి పీవీపీ తదితరులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. అలనాటి నుంచి నేటి వరకు సంగీతాభిమానుల ఆదరణ పొందిన సినీ గీతాల ఆలాపనతో కళావేదిక సంగీతమయంగా మారింది. గాయనీ గాయకుల మధుర గానానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. తెలుగు--హిందీ సినీ సంగీత మాధుర్యాన్ని ఒకే వేదికపై ఆవిష్కరించిన ఈ కార్యక్రమం ఆద్యంతం ఆకట్టుకుంది. కార్యక్రమ నిర్వాహకుడు ఆనంద్ పాల్గొన్న అతిథులు, కళాకారులు, సంగీతాభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

## 111 సినీ గీతాలతో అరుదైన రికార్డు
## ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గాయని మల్లాది ఉషారాణి

**20 మంది సహ గాయకులతో 12 గంటలపాటు నిర్విరామ సంగీత ప్రదర్శన**

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
ప్రముఖ గాయని శ్రీమతి మల్లాది ఉషారాణి 12 గంటలపాటు నిర్విరామంగా 111 సినీ గీతాలను ఆలపించి అరుదైన ఘనత సాధించారు. ఈ సంగీత ప్రదర్శన ద్వారా ఆమె నాలుగు ప్రతిష్ఠాత్మక రికార్డులు, అవార్డులను సొంతం చేసుకున్నారు.

సెప్టెంబర్ 19న చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వహించిన ప్రత్యేక సంగీత కార్యక్రమంలో ఉషారాణి 20 మంది సహ గాయకులతో కలిసి మొత్తం 111 పాటలను ఆలపించారు. 1932 నుంచి 2024 వరకు సుమారు 50 మంది ప్రముఖ గాయనీమణులు ఆలపించిన సినీ గీతాలను ఎంపిక చేసుకొని ప్రదర్శించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.




తొలితరం గాయని రావు బాలసరస్వతీదేవి నుంచి నేటి తరం గాయని గీతా మాధురి వరకు వివిధ తరాలకు చెందిన గాయనీమణుల పాటలను ఆమె తనదైన శైలిలో ఆలపించారు. శ్రీరంగం గోపాలరత్నం, జిక్కి, లీల, పి.సుశీల, ఎస్.జానకి తదితర ప్రముఖ సినీ నేపథ్య గాయనీమణుల గీతాలను ఆలపించి ప్రేక్షకులను అలరించారు.

ఈ అద్భుత ప్రదర్శనతో మల్లాది ఉషారాణి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ ఐకాన్ అవార్డ్స్, వావ్ మ్యూజిక్ నంది అవార్డ్స్, గ్లోబల్ మల్టీ టాలెంట్ అవార్డ్స్‌తో గుర్తింపు పొందారు.

శ్రీవరం సుస్వరాలు, గ్లోబల్ టాలెంటెడ్ మ్యూజికల్ ఆర్ట్స్ ఫౌండేషన్, ఇండియన్ కల్చరల్ ఐకాన్ అవార్డ్స్, ఉషా మ్యూజిక్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్, పీఎంఎస్ఎస్ఎస్ సంస్థలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి.

ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్, మూర్తి శ్రీరామ్, నాగ శివరామ్, త్రినాథరావు, సుధారాణి తదితర ముఖ్య అతిథుల చేతుల మీదుగా మల్లాది ఉషారాణి అవార్డులను అందుకున్నారు. సంగీతంపై అంకితభావంతో 20 మంది సహ గాయకుల సహకారంతో 111 పాటలను ఆలపించి సరికొత్త రికార్డు నెలకొల్పడం అభినందనీయమని అతిథులు కొనియాడారు.

## అలరించిన 'జవహర్ సినీ గాన లహరి'
## ఏఎన్నార్ జయంతి సందర్భంగా సినీ సంగీత విభావరి

**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు జయంతిని పురస్కరించుకొని 'జవహర్ సినీ గాన లహరి--సీజన్ 17' సంగీత కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. చిక్కడపల్లిలోని శ్రీ త్యాగరాయ గానసభలో ఉన్న కళా లలితకళా వేదిక ఈ సంగీత విభావరికి వేదికైంది.

గాయకుడు, నిర్వాహకుడు దోళా జవహర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అలనాటి, నేటి మధురమైన సినీ గీతాలను గాయకులు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. సంగీతాభిమానుల కరతాళధ్వనుల మధ్య కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సిటీ సివిల్ కోర్టు సూపరింటెండెంట్ అంజనీదేవి హాజరయ్యారు. మరో ముఖ్య అతిథిగా కళాకారుడు, స్వరకిన్నెర శారదా పురస్కార గ్రహీత డాక్టర్ త్రినాథరావు పాల్గొన్నారు. మల్లాది ఉష కరావోకే సంగీత సహకారం అందించారు.




సినీ సంగీతం ద్వారా అక్కినేని నాగేశ్వరరావుకు ఘన నివాళి అర్పించడం అభినందనీయమని అతిథులు పేర్కొన్నారు. సాయంత్రం 4.30 నుంచి రాత్రి 9 గంటల వరకు సాగిన ఈ సంగీత కార్యక్రమంలో కళాకారులు, గాయకులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్‌పై విద్యార్థులకు అవగాహన
## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: శక్తి బృందం

**మహిళలు, బాలికల భద్రతకు హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగంపై అవగాహన**





**సెప్టెంబర్ 23 (ట్రైనెట్ న్యూస్):**
బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, చీరాల డీఎస్పీ మోయిన్ సూచనలతో, చీరాల 2 టౌన్ సీఐ శశికుమార్ పర్యవేక్షణలో బుధవారం విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్తపేట యానాది కాలనీ జిల్లా పరిషత్ పాఠశాలలో చీరాల సబ్ డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా శక్తి బృందం కానిస్టేబుల్ కె. సుబ్బారావు విద్యార్థినీ, విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్‌టీజింగ్, రోడ్డు భద్రతా నిబంధనలు, శక్తి యాప్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించడంతో పాటు వాటిని అరికట్టడంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సమాజం కీలక పాత్ర పోషించాలని సూచించారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు లేదా పోలీసులకు తెలియజేయాలని కోరారు.

ఈవ్‌టీజింగ్‌కు పాల్పడటం చట్టరీత్యా నేరమని, ఎవరైనా విద్యార్థినులను వేధించినా లేదా అనుచితంగా ప్రవర్తించినా భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రత కోసం పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

అత్యవసర పరిస్థితుల్లో మహిళలు, బాలికలు తక్షణ పోలీస్ సహాయం పొందేందుకు శక్తి యాప్ ఉపయోగ పడుతుందని వివరించారు. అలాగే పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వచ్చే తప్పుడు వార్తలు, అపరిచితుల నుంచి వచ్చే సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

అదేవిధంగా పోక్సో చట్టం, మహిళలు మరియు బాలికల రక్షణకు సంబంధించిన అంశాలతో పాటు స్వీయ రక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) చర్యలపై అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు 100, 112, 181, 1972, 1091, 1098 హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించాలని, పోలీస్ శాఖ తక్షణమే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.










Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136